విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - బుట్టాయిగూడెం: ప్రజల సమస్యలను ఎత్తిచూపడంలో విశాలాంధ్ర దినపత్రిక ఎప్పుడు ముందు వరుసలో ఉంటుందని టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షులు ముళ్ళపూడి మునేంద్ర ప్రసాద్ అన్నారు. 2026 నియోజకవర్గ విశాలాంధ్ర క్యాలెండర్ ను సూరిపువారిగూడెంలో బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికి తీయడంలో విశాలాంధ్ర పత్రిక అన్ని విభాగాల్లో తనదైన ముద్ర వేస్తుంద న్నారు. 2026 క్యాలెండర్ చాలా ఆకర్షణీయంగా ఉందని, విశాలాంధ్ర యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎన్ క్రాంతినాథ్, ఎం గణేష్, ఎం రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలు

పింఛన్ పంపిణీ

విశాలాంధ్ర-లింగపాలెం: కొత్త సంవత్సరంలో పెన్షన్ దారులంతా సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో ఒకరోజు ముందుగానే ముఖ్యమంత్రి చంద్రబాబు పెన్షన్లు పంపిణీ చేశారని ఎమ్మెల్యే రోషన్ కుమార్ తెలిపారు. మఠంగూడెంలో జరిగిన పెన్షన్ పంపిణీలో ఈయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఈయన తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రజలందరకు మంచి జరగాలని ఈయన ఆకాంక్షించారు. కూటమి నాయకులు పాల్గొన్నారు. మండల టిడిపి పార్టీ అధ్యక్షులు,సొసైటీ చైర్ పర్సన్ గరిమెళ్ళ చలపతి బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు రాయంకుల చక్రధరరావు పాల్గొన్నారు.

పెన్షన్‌ను అవసరాలకు దాచుకోవాలి : కలెక్టర్ నాగరాణి

విశాలాంధ్ర-పాలకోడేరు: ప్రతినెల ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సామా జిక పెన్షన్‌లో కొంత భాగాన్ని భవిష్యత్తు అవసరాల కోసం పొదుపు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడనాగరాణి అన్నారు. పాలకోడేరుమండలం కుముదువల్లి గ్రామంలోని చినపేటలో డి.ఆర్.డి.ఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను స్వయంగా అందజేసి వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుమారుడు చదలవాడ భరత్ వృద్ధులకు పళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లను ఒకరోజు ముందుగానే ఈ రోజు అక్టోబర్ 31 వేకువ జామునే ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేసేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేసామన్నారు. పింఛన్ల పంపిణీ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారుల క్షేమ సమాచారాన్ని, ఆరోగ్య విషయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. జిల్లావ్యాప్తంగా 20 రకాలపెన్షన్లకు సంబంధించి రూ.97.19 కోట్ల రూపాయలు 2,25,521 మంది లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పి.డి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, ఏపీవో ఎం.శ్రీనివాస ప్రసాద్, ఎంపీడీవో రెడ్డయ్య, తహసిల్దార్ ఎస్.విజయలక్ష్మి, సర్పంచ్ భూపతి రాజు వంశీకృష్ణ, ఈవోపీఆర్డీ ఎంపీఎస్ రాంప్రసాద్, ఎంఈఓ పివీఎస్ నాగార్జున, స్థానిక కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 2.59 లక్షల మందికి రూ. 113. 68 కోట్లు పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర- ఏలూరు: జిలాల్లో జనవరి నెలకు సంబంధించి సామజిక పెన్షను 2 లక్షల 59 వేల 151 మంది పెన్షన్ దారులకు రూ.113.68 కోట్లు పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక పవర్ పేటలోని చిట్టివలస పాకల వద్ద బుధవారం లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతీ నెల ఏ సమయానికి పెన్షన్ తీసుకుంటున్నారని లబ్దిదారులను అడిగారు. సచివాలయ సిబ్బంది ప్రతీ నెల 1వ తేదీ ఉదయమే తమకు పెన్షన్ అందిస్తున్నారని, ఒకొక్కసారి ఒక రోజు ముందుగానే పెన్షన్ అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పెన్షన్లను ఒక రోజు ముందుగానే డిసెంబర్, 31 వతేదీ ఉదయం 7 గంటల నుండి పెన్షన్‌దార్లకు అందిస్తున్నామన్నారు. పెన్షన్‌ను తప్పనిసరిగా లబ్ధిదారుల ఇళ్ల వద్దే పంపిణీ చేయాలనీ, ఇంటివద్ద పంపిణీ చేయక పోతే వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. 31న తీసుకోని వారికి జన వరి, 2న అందించడం జరుగతుందన్నారు. పెన్షన్ల పంపిణీకి 5047 మంది సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. అనంతరం ఆ ప్రాంతంలో పారిశుద్ధ్యం, డ్రైన్‌ను కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ వెంట ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ.భానుప్రతాప్, డీఆర్డిఏ పీడీ ఆర్. విజయరాజు, ఏలూరు తహసీల్దార్ గాయత్రి, స్థానిక కార్పొరేటర్, పురపాలక సంఘాల అధికారులు పాల్గొన్నారు.

పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-జీలుగుమిల్లి: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఒకరోజు ముందుగానే సామాజిక పెన్షన్లు అందజేయటం ప్రజల సంక్షే మానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. బుధవారం బర్రింకలపాడులో పెన్షన్లు అందజేశారు. నూతన సంవత్సరాన్ని ఆనం దంగా స్వాగతించేందుకు ప్రభుత్వం తీసుకున్న ముందస్తు నిర్ణయంతో లబ్ధిదా రులు హర్ష వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడు కట్టుబడి ఉందని అన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతు వులు అర్హులైన లబ్ధిదారులకు సమయానికి పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

విశాలాంధ్ర-ఉండి: మండల పరిధిలోని 19 గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా సర్పంచులు, కార్యదర్శులు, ఎంపిటిసిలు, అధికారులు పనిచేయాలని పరిషత్ అధ్యక్షులు ఇందుకూరి శ్రీహరి నారాయణ రాజు పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం శ్రీహరి నారాయణరాజు అధ్యక్షతన బుధవారం జరిగింది. సమావేశంలో పలు శాఖలకు సంబంధించిన అధికారులు ఆయా శాఖల పరిధిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అనంతరం సభను ఉద్దేశించి శ్రీహరి రాజు మాట్లాడుతూ 2025 అభివృద్ధి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ 2026 సంవత్సరంలో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పనిచేయాలని శ్రీహరి రాజు పిలుపునిచ్చారు. ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ 2025 బడ్జెట్ ముగిస్తూ 2026 బడ్జెట్‌ను రూపకల్పన చేసి సభ ఆమోదించిన పిమ్మట రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సచివాలయ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-బుట్టాయి గూడెం : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్విని యోగం చేసుకొని అభివృద్ధి చెందాలని టిడిపి సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు నల్లూరి కృష్ణ మోహన్ అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సచివాలయం సిబ్బందితో ఆయన పాల్గొని వృద్ధులకు, వితంతులకు బుధవారం పెన్షన్ పంపిణీ చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

150 లీటర్లు బెల్లం ఊట ధ్వంసం

విశాలాంధ్ర-టీనరసాపురం: చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని టీ నరసాపురం మండలం వెలగపాడు గ్రామంలో దాడులు నిర్వహించి 150 లీటర్లు బెల్లం ఊటను ధ్వంసం చేసి ఇరువురు వ్యక్తులపై పరారి కేసు నమోదు చేసినట్లు చింతలపూడి ఎక్సైజ్ సీఐ పి అశోక్ తెలిపారు.

విద్యుత్తు మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి

ఏఐటీయూసీ డిమాండ్

విశాలాంధ్ర - ఏలూరు: విద్యుత్తు సంస్థలో పనిచేస్తున్న విద్యుత్తు మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. బుధవారం ఉదయం స్థానిక స్ఫూర్తి భవనం నందు విద్యుత్తు మీటర్ రీడర్స్ సమావేశం కె మురళి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్‌డాంగే, సహాయకార్యదర్శి పి.కిషోర్, ఏలూరు ఏరియా కార్యదర్శి ఏ అప్పలరాజు విద్యుత్తు మీటర్ రీడర్స్ యూనియన్ జిల్లా నాయకులు కె నాగ మల్లేశ్వరరావు, పి. జాకబ్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో సుమారు 20 సంవత్సరాల నుండి విద్యుత్తు మీటర్ రీడర్స్ పనిచేస్తున్నారన్నారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో మీటర్ రీడర్స్ ఉపాధి ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మీటర్ రీడర్స్‌కు విద్యుత్తు సంస్థలోనే ప్రత్యామ్నాయంగా ఉపాధి చూపించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ మీటర్ రీడర్స్‌కు వారి అర్హతను బట్టి షిఫ్ట్ ఆపరేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్, అటెండర్స్, డ్రైవర్లు, వార్డు అండ్ వాచ్‌మెన్ తదితర రూపాల్లో విద్యుత్ సంస్థలో ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి డివిజన్ సబ్ డివిజన్ పరిధిలో బ్రేక్ డౌన్ గ్యాంగ్ నియమించడం వలన ట్రీ కటింగ్ మెయింటినెన్స్, నిరంతరం విద్యుత్తుకు అంతరాయం లేకుండా నిర్వహించేందుకు ఎంఆర్‌టీలో, స్కిల్ అన్ స్కిల్డ్ వర్కర్లుగా నియమించాలన్నారు. డి లిస్టులో మీటర్లు మార్చడానికి మీటర్ రీడర్లను నియమించాలన్నారు. మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు నెలవారి వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మీటర్ రీడర్స్‌కు ఏస్కో ఎకౌంట్లు ద్వారా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో మీటర్ రీడర్స్ యూనియన్‌తో చేసిన ఒప్పం దాలను అధికారులు అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో మీటర్ రీడర్స్ జి దుర్గారావు, ఎం సింహాచలం, ఆర్ అప్పలస్వామి, కె మురళి, కే ఎస్ ఎస్ రాకేష్, జి శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం మీటర్ రీడర్స్ సమస్యల పై జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ ఆఫీసు నందు, ఎస్ఈ అందుబాటులో లేకపోవడంతో డీఈ కమర్షియల్ ఇన్‌ఛార్జ్‌కు వినతి పత్రం అందించారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర-బుట్టాయిగూడెం: పెండింగ్‌లో ఉన్న పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు కారం దారయ్య డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా తమ వేతనాలు చెల్లించాలని నిరసన వ్యక్తం చేస్తూ, స్థానిక కరాటం రంగనాయకమ్మ సామాజిక ఆరోగ్య కేంద్రంలో సమ్మె చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు దారయ్య బుధవారం సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రింబవళ్లు సేవలందిస్తూ గత 3 నెలలుగా వేతనాలు లేక ఇబ్బంది పడుతున్న కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. చాలీచాలని జీతాలతో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తూ కష్టపడుతున్న కార్మికుల జీతాలు వేయకుండా కాంట్రాక్టర్లు కాలయాపన చేస్తున్నారని, గత 20 నెలలుగా పీఎఫ్, మూడు నెలలుగా జీతాలు విడుదల చేయకుండా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండి పడ్డారు. నేటితో పాత కాంట్రాక్టర్లు తొలగిపోయి, కొత్తకాంట్రాక్టర్లు వస్తున్నారన్నారు. కార్మికులకు రావాల్సిన జీతాలు ఎవరు ఇస్తారో తెలియక ఆందోళన చెందుతున్నారని దానిపై స్పష్టత ఇవ్వాలని ఆయన అన్నారు. వారికి రావలసిన వేతనాలు వెంటనే మంజూరు చేసి పారిశుద్ధ్య కార్మికులను అన్ని విధాల ఆదుకోవాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకటేశ్వరరావు, యూనియన్ నాయకురాలు మర్రి సత్యవతి, జె కృష్ణ, ఎం సుందరమ్మ, ఎం సుజాత, కె లక్ష్మీ, యస్ ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలను విడుదల చేయాలి

విశాలాంధ్ర-నూజివీడు: ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్, పెండింగ్‌లో ఉన్న మూడు నెలలు జీతాలు, పీఎఫ్‌లు వెంటనే విడుదల చేయాలి డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్& వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో నూజివీడు ఏరియా హాస్పిటల్ ఇంచార్జ్ డాక్టర్ శ్రీనివాసరావు కి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నూజివీడు నియోజకవర్గ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి చాట్ల పుల్లారావు మాట్లాడుతూ గత మూడు నెలల నుండి పెండింగ్‌లో జీతాలు ఉండటం వలన చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. పండగ రోజుల్లో కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి వచ్చింది అని, శానిటేషన్ కాంట్రాక్టర్ నిమ్మకు నిరెత్తినట్లుగా ఉన్నారని విమర్శించారు. హాస్పటల్ శానిటేషన్కు సంబంధించి శుభ్రపరచడానికి కావలసిన మెటీరియల్ రెగ్యులర్‌గా సరఫరా చేయడం లేదు, పాత మరియు కొత్త ఆసుపత్రి భవనాలు శానిటేషన్ చేయడానికి వర్కర్స్‌ను కూడా పెంచాలన్నారు. కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ శానిటేషన్ కార్మికులు వై పద్మ, రోజా, రమాదేవి, పెద్దమణి, సుమలత, మాలిని, రషీద, సుందరి, శ్రీను, నాగేశ్వరమ్మా, ఆదిత్య, ఏలియా తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో సేవలు వెలకట్టలేనివి

విశాలాంధ్ర-గణపవరం: పంచాయతీ రాజ్ శాఖలో అవిశ్రాంతంగా, నిస్వార్థ సేవలందించి ప్రస్తుతం గణపవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా విధులు నిర్వహిస్తున్న ఆర్. బేబీ శ్రీ లక్ష్మీ బుధవారం పదవీ విరమణ చేయనున్న సందర్భంగా గణపవరం మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో అభినందన సన్మాన సభ నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ హాజరై ఆర్ బేబీ శ్రీ లక్ష్మీ సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే బి. మెహర్ కృష్ణంరాజు (రిటైర్డ్ జెటిఓ) ఆర్ బేబీ శ్రీ లక్ష్మీ దంపతులను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి, గణపవరం ఎంపీపీ దండు వెంకటరామరాజు (అర్ధవరం రాము) మండల ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బంది పదవీ విరమణ చేస్తున్న అధికారిణికి శుభాకాంక్షలు తెలిపారు.

రోడ్డు పనులు ప్రారంభంపై హర్షం

విశాలాంధ్ర- చింతలపూడి, టీ నరసాపురం: మండల ప్రజలు అనేక సంవత్సరా లుగా ఎదురు చూస్తున్న చింతలపూడి-టీ నరసాపురం అండ్ బి రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభించడం పట్ల మండలానికి చెందిన సామాజిక కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్‌కి బుధవారం ధన్యవాదాలు తెలిపారు. ఏళ్ళ తరబడి గుంతలమయంగా మారి నరకప్రాయంగా ఉన్న చింతలపూడి రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టడంతో రోడ్డుకు మోక్షం లభించిందని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రోషన్ కుమార్‌ని కలిసి ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు నాణ్యత ప్రమాణాలు పాటించాలని మూడు చోట్ల టర్నింగులు తగ్గించి ప్రమాదాల నివారణ చర్యలు కూడా చేపట్టాలని కోరారు. సామాజిక కార్యకర్తలు కొరివి నాగేశ్వరరావు, పింగుల మధు, కటకం వెంకటేశ్వరరావు (కొండ), కన్నం సర్వేశ్వరరావు, బాబు, ఎర్రం శెట్టి సుబ్బారావు పాల్గొన్నారు.

జాతీయ ఇంటిగ్రేషన్ క్యాంపులో విద్యార్థిని

విశాలాంధ్ర- తణుకు: నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపులో తమ కళాశాల విద్యార్థిని సింగంపల్లి ఉమా శ్రీలక్ష్మి పాల్గొందని ఎస్ కే ఎస్ డి డిగ్రీ మహిళా కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ యు లక్ష్మీ సుందరి బాయ్ తెలిపారు. ఈనెల 22 నుంచి 28వ తేదీ వరకు హైదరాబాద్‌లోని మర్రి లక్ష్మారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలోని తమ కళాశాల విద్యార్థిని ప్రాతినిధ్యం అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ క్యాంపు ఉద్దేశం భిన్నత్వంలో ఏకత్వం అని వివిధ రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయాలు భాషలు జీవనశైలి జాతీయ సమైక్యతను పెంపొందించడం వ్యక్తిత్వ వికాసం నాయకత్వ లక్షణాలు ఆత్మవిశ్వాసం సామాజిక బాధ్యత తదితర విషయాలు తెలియజేశారన్నారు. ఇంకా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కెవి శ్యామలాదేవి, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

పారిశుద్ధ్య కార్మికుల ధర్నా

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: ఏపీ మెడికల్ కాంటాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా రెండో రోజైన బుధవారం జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ శానిటరీ వర్కర్స్ సెక్యూరిటీ సిబ్బంది హాస్పిటల్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మండల కార్యదర్శి కుంచె వసంతరావు, గౌరవాధ్యక్షులు జంపన వెంకటరమణ రాజు మాట్లాడుతూ పెండింగ్ వేతనాలు ఇవ్వాలని గత రెండు రోజులుగా విధులు బహిష్కరించి, ధర్నా నిర్వహిస్తున్నారు. పారిశుద్ధ కార్మికులకు సంఘీభావం తెలిపిన ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో కడు దుర్భరమైన పరిస్థితి ఎదుర్కొంటున్న పారిశుద్ధ కార్మికులకు, ప్రభుత్వానికి ఏజెన్సీల పేరిట దళారుల వ్యవస్థను కొనసాగించడం సహేతుకం కాదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్లో ఒకటైన కాంట్రాక్ట్ ఏజెన్సీను తొలగించి ప్రభుత్వమే ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా పరిగణించాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ,లకు ఎంత కట్ అవుతుందో, వివరాలు ప్రతీ కార్మికుడికి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్మికులకు జీతాలు చెల్లించలేని అసమర్థకాంట్రాక్ట్ ఏజెన్సీ వెంటనే రద్దు చేయాలని, డిమాండ్ చేశారు. కార్మికులకు ఇవ్వవలసిన పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పారిశుద్ధ్య కార్మికులు నిరవధిక సమ్మెకు దిగుతారని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో మేరీ, దయామని, చంద్రకళ, చల్లాలు, వేముల రాజు, శ్రీను, కృష్ణవేణి, శకుంతుల, లక్ష్మీ, అనసూయ, దుర్గారావు, రమాదేవి, సత్యవతి పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-భీమవరం: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) నూతన డైరీ, క్యాలెండర్‌ను ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు క్యాంపు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కని బోధన చేసి పది పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జి.ప్రకాశం, ఉపాధ్యక్షుడు జి.ప్రసన్నకుమార్, భీమవరం మండలశాఖ అధ్యక్షుడు ఐ.శ్రీని వాస్, ప్రధాన కార్యదర్శి పి.పీటర్, వై.విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'బంగారు' దొంగ అరెస్ట్

విశాలాంధ్ర - ముసునూరు: గత నవంబర్ నెలలో మండలంలోని వలసపల్లి గ్రామంలో ఇల్లు అద్దెకు తీసుకుని, పక్క ఇంట్లో నివాసం ఉంటున్న బండారుపల్లి జయలక్ష్మి భర్త(లేటు) పుల్లయ్య వయసు 68 సంవత్సరాలు అనే వృద్ధ మహిళతో పరిచయం పెంచుకొని, మాయమాటలతో నమ్మించి ప్రసాదం అని తెలుపుతూ పానకంలో మత్తుమందు కలిపి బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్ దొంగిలించిన సంఘటన పాఠకులకు విధితమే. ఇదే తరహాలో పలుచోట్ల దొంగతనాల కేసులు వివిధ పోలీస్ స్టేషన్లో నమోదు కావడంతో ఏలూరు జిల్లా పోలీస్ సూపరిండెంట్ శ్రీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నూజివీడు సబ్ డివిజన్ డీఎస్పీ కేవీవీఎన్‌వీ ప్రసాద్ ఉత్తర్వులపై నూజివీడు రూరల్ సీఐ కె రామకృష్ణ పర్యవేక్షణలో ముసునూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం చిరంజీవి నాయకత్వంలో ప్రత్యేక బృందం చేపట్టిన దర్యాప్తులో వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకొని రెండు తెలుగు రాష్ట్రాలలో మత్తుమందులు ఇచ్చి వరుస దొంగతనాలకు పాల్పడుతున్న పబ్బరాజు వెంకట యుగంధర్‌ను ఎట్టకేలకు తాడేపల్లి మండలం కొలనుకొండ గ్రామం వద్ద ముసునూరు ఎస్ఐ చిరంజీవి వలపన్ని చాకచక్యంగా పట్టుకుని అరెస్టు చేశారు. నిందితుని వద్ద నుండి సుమారు 149 గ్రాముల బంగారు ఆభరణాలు, నాలుగు సెల్ ఫోన్లు, హోండా షైన్ మోటార్ సైకిల్, నిద్ర మాత్రలు, నేరాలకు పాల్పడే సమయంలో ఉపయోగించే పానకం తయారి సామాగ్రిని స్వాధీనపరచుకున్నట్టు తెలిపారు.

స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక లభ్యత ఉండేలా చర్యలు : కలెక్టర్ వెట్రిసెల్వి

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లా అవసరాలకు అనుగుణంగా ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక లభ్యత ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి గనుల శాఖ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఉచిత ఇసుక విధానం ద్వారా ప్రజల అవసరాలకు, వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి, నిర్మాణ పనులను అవసరమైన ఇసుకను అందుబాటులో ఉంచేవిధంగా ఇసుకస్టాక్ పాయింట్ల వద్ద నిల్వఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉచిత ఇసుక నూతన విధానాన్ని అధికారులు పారదర్శకంగా అమలుచేయాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉచిత ఇసుక పంపిణీ సులభతరం చేయాలన్నారు. ఏలూరు జిల్లాలోని కుకునూరు మరియు వేలేరుపాడు మండలాల షెడ్యూల్డ్ ప్రాంతాలలో బహిరంగ ఇసుక రీచ్‌ల కేటాయించాలన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఇసుక తవ్వకాలను చేపట్టడానికి అర్హులైన గిరిజన సొసైటీలకు ప్రోత్సహించాలని, సంబంధిత ప్రాంతాలలో ఇసుక కార్యకలాపాలను చేపట్టడానికి నమోదైన గిరిజన సొసైటీల వివరాలను అందించాలని ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారిని మరియు కుకునూరు, వేలేరుపాడు తహశీల్దార్లను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, అదనపు ఎస్పీ నక్కా సూర్య చంద్ర రావు, జంగారెడ్డిగూడెం ఆర్డీఓ రమణ, గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్‌పాపారావు, కాలుష్య నియంత్రణమండలి ఈఈ వెంకటేశ్వర రావు, రవాణాశాఖఅధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పింఛన్ అందజేత

విశాలాంధ్ర-తణుకు: అత్తిలి మండలం పాలి గ్రామంలో లబ్ధిదారులు ఇంటికి స్వయంగా వెళ్లి పింఛన్లు అందజేసిన ఆరిమిల్లి రాధాకృష్ణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక ప్రతి ఒకటో తారీకున పింఛన్ అందజేయడం జరుగుతుందన్నారు. ఉదయం 8 గంటలకే 99% పింఛన్లు అందజేయడం జరుగుతుందన్నారు. సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి ఉదయాన్నే పనిచేస్తున్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే కూటమి లక్ష్యం

విశాలాంధ్ర-భీమవరం: లంకపేటలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీలో ప్రభుత్వ సిబ్బందితోపాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్, పెన్షన్ల పెంపు, తల్లికి వందనం స్త్రీ శక్తి, ఉచిత గ్యాస్ సిలిండర్స్ పంపిణీ నిరుద్యోగులకు లక్షలాది ఉద్యోగాలు ఉపాధి కల్పన వేలాది పరిశ్రమల ఏర్పాటు విద్యారంగంలో సంస్కరణలతో పాటు 60 పథకాలను హామీలను అమలు చేస్తూ పేదలను సంపన్నులను చేయడమే కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లక్ష్యమన్నారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ నూతన సంవత్సరం జనవరి ఒకటో తేదీన అందించల్సిన సామాజిక పెన్షన్లను ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు అందించడంతో పెన్షన్ దారుల ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. చెరుకుపల్లి సంతోష్ కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఇందుకూరి రామలింగరాజు, మాజీ వైస్ చైర్మన్ మెంటే గోపి పట్టణ ప్రధాన కార్యదర్శి చెల్లబోయిన గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

నగదు బాధితుడికి అందజేత

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : పోగొట్టుకున్న నగదును ఎస్సై చంద్ర శేఖర్ తన సిబ్బందితో కలిసి నలభై ఎనిమిది గంటల్లోనే సాంకేతికతను ఉపయోగించి బాధితుడికి నగదును అందజేసి సమర్థతను చాటుకు న్నారు. ఎస్ఐ వి చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం బయ్యన్న గూడెం గ్రామానికి చెందిన ఎన్ మణికంఠ కుమార్ ఒకరికి పంపాల్సిన సొమ్ము పొరపాటున వేరే ఖాతాలోకి రూ1.50వేలు బదిలీ చేశారు. తన కష్టార్జితం చేజారిపోవడంతో ఆందోళన చెందిన బాధితుడు వెంటనే సైబర్ క్రైమ్ విభాగానికి, కొయ్యలగూడెం పోలీసులకు ఫిర్యాదు చేయడ ంతో బాధితుడి ఫిర్యాదుపై పోలవరం డిఎస్పి ఎం. వెంకటేశ్వరరావు, పోలవం సిఐ సురేష్ బాబు, ఆదేశాలతో దర్యాప్తు చేపట్టి. సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ దాసు,ఇతర అధికారుల సహకారంతో నగదు జమ అయిన వ్యక్తి యొక్క బ్యాంక్ ఖాతా వివరాలను సేకరించామన్నారు. దాంతో నగదు అకౌంట్లోకి జమ అయిన ఖాతాదారుడిని సంప్రదించి, చట్టపర మైన నిబంధనలను వివరించి అవగాహన కలిగించి బాధితుడికి చెందిన పూర్తి నగదును రికవరీ చేసి అందజేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. పోలీసు శాఖను టిడిపిమండల అధ్యక్షుడు పారేపల్లి నరేష్ అభినందించారు.

ఎన్ఎస్ఎస్ శిబిరాలు

విశాలాంధ్ర-నూజివీడు : రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు నిర్వహించబడిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం సేవా కార్యక్రమాలు ముగిశాయి. బోరవంచ గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో శిబిర కార్యక్రమంలో పరిసరాల శుభ్రత, వృక్షారోపణ కార్యక్రమాలు నిర్వహించి పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అలాగే ఉర్దూ మాధ్యమ పాఠశాలలో యోగా అవగాహన కార్యక్రమం నిర్వహించి శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వివిధ ఆటలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఎన్ఎస్ఎస్ యూనిట్-3 ఆధ్వర్యంలో రావిచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలలో చదువుతో పాటు శారీరక ఆరోగ్యం ప్రాముఖ్యతను చాటిచెప్పేలా ఆటలు నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

ఎస్సైకు ఉత్తమ సేవా పురస్కారం

విశాలాంధ్ర-తాళ్లపూడి : మండల ఎస్సైగా తోట రామకృష్ణ అందించిన ఉత్తమ పోలీస్ సేవలను గుర్తిస్తూ, జిల్లా ఎస్పీ నుండి తాళ్లపూడి ఉత్తమ సేవ పురస్కారాన్ని అందుకున్నారు. 2025వ సంవత్సరంలో పోలీస్ చేసిన ఉత్తమ సేవలకుగాను, మండలంలో శాంతిభద్రతల పరిరక్షించడంలోను, అసాంఘిక కార్యక్రమాలును నిరోధించడంలోను లా అండ్ ఆర్డర్‌ను సక్రమంగా అమలు పరుస్తూ ప్రజలు మన్ననలు పొందినందుకు గాను అవార్డు అందుకున్నారు. ఎస్పీ తొ నర్సింహ కిషోర్ తో పాటు కొవ్వూరు డిఎస్పీ దేవకుమార్, వున్నారు. తాళ్లపూడి ఏరియా స్పెషల్ బ్రాంచి కానిస్టేబుల్ రాజ్ యాదవ్ కూడా మరో సేవ అవార్డును ఎస్పీ ద్వారా అందుకున్నారు.

విశాలాంధ్ర
తూర్పుగోదావరి జిల్లా

సమన్వయంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-నిడదవోలు: ప్రభుత్వం, ఉద్యోగుల సమన్వయంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఏపీఎన్‌జీజీఓ అసోసియేషన్ నిడదవోలు తాలూకా 2026 సంవత్సరం క్యాలెండర్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు. దుర్గేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసే పథకాలు, రాష్ట్ర అభివృద్ధి విజయవంతం కావాలంటే ప్రభుత్వంతో ఉద్యోగుల సమన్వయం ఎంతో అవసరమన్నారు. ఏపీ ఎన్జీవోస్ సమస్యలు పరిష్కారానికి కూటమీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా క్యాలెండర్‌ను ఆవిష్కరించి ప్రదర్శించారు. తాలూకా అధ్యక్షులు కె.నందీశ్వరుడు, కార్యదర్శి జె.జయంత్, జిల్లా ఉపాధ్యక్షులు యస్.కె.ఖాసీం సాహెబ్, వివిధ శాఖల ఉద్యోగులు, నిడదవోలు ఉపఖజానాధికారి పి.ఫణీంద్ర పాల్గొన్నారు.

కొవ్వూరు పట్టణంకు మహర్దశ

థర్డ్ గ్రేడ్ మున్సిపాలిటీ నుంచి గ్రేడ్ వన్ మున్సిపాలిటీగా గుర్తింపు

విశాలాంధ్ర-కొవ్వూరు: పుష్కరాల ముందు ఈ సంఘటనలతో కొవ్వూరు పట్టణం మరింత వేగంగా అభివృద్ధి చెందే అవకాశం కాన వస్తుంది. గ్రేడ్ వన్ మున్సిపాలిటీగా గుర్తింపు రావడానికి స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు విశేష కృషి చేశారు. ఈయనకు స్థానిక నాయకులు కూడా మద్దతు తెలపడంతో మున్సిపల్ మంత్రి నారాయణ దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మున్సిపల్ గ్రేడ్ వన్ స్థానాన్ని అందుకోవడానికి సమిష్టి కృషి చేశారు. దీంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మున్సిపాలిటీకి వచ్చే నిధులు రేషియో మరింత పెరిగి పట్టణాభివృద్ధి అభివృద్ధి చెందే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కలిసి వచ్చే కాలానికి నడిచి వచ్చే కొడుకు వస్తాడని ఈ సంఘటనరుజువు చేస్తుంది. ఇప్పటికే 450 కోట్ల ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి అందాయి. ఈ నేపథ్యంలో పట్టణంలో ప్రధానంగా ఉన్న దోమల సమస్యలతో పాటు మరికొన్ని ప్రధాన సమస్యలు కూడా పరిష్కారం అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇంకా అవకాశాన్ని సద్వినియోగం చేయవలసిన బాధ్యత పాలకులు అధికారులపై ఉందని ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తో పాటు స్థానిక రాజకీయ నాయకులను ప్రజలు అభినందిస్తున్నారు.

93 శాతం పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-చాగల్లు: తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండలం మొత్తం మీద బుధవారం ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ దాదా పుగా 93% పంపిణీ చేయడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీదేవి తెలిపారు. చాగల్లు గ్రామానికి మంజూరు కాబడిన స్పౌజ్ పింఛన్లు పంపిణీలో గ్రామ పెద్దలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు నిత్యావసరాలు

విశాలాంధ్ర-కడియం : కడియం మండలం, కడియపులంక గ్రామ పంచాయతీ దోసాలమ్మ కాలనీలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన యాల్లంశెట్టి సముద్రుడు, లక్ష్మీల కుటుంబాలకు బాధ్యత సేవా సంస్థ బియ్యం, వంట సామాగ్రి, దుస్తులు, నగదు, అందజేశారు. మండల మాజీ వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షులు ఈలీ గోపాలం బాధితులకు 25 కేజీల బియ్యం, దుస్తులు అందజేయగా, వైయస్ఆర్సీపీ నాయకులు ఆరేటి వెంకట్రావు 2000 రూపాయలు సహాయంగా అందించారు. ఈ సందర్భంగా బాధ్యతా సేవా సంస్థ అధ్యక్షులు గిరజాల బాబు మాట్లాడుతూ బాధితులు తమ జీవితకాలం కష్టపడి సంపాదించి, ఇల్లు నిర్మించుకుందామని ఉంచుకున్న నాలుగు లక్షల యాభై వేల రూపాయలు ఈ అగ్ని ప్రమాదంలో కాలి బూడిద వటం దురదృష్టకరమని, బాధితులు ధైర్యంగా ఉండాలని అన్నారు. మంచి మనసుతో సహాయం చేసిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ విభాగ కార్యదర్శి తిరుమలశెట్టి శ్రీను, మార్గాని బలరామ్, గట్టి వీరబాబు, ముద్రగడ మహేష్, పున్నమరాజు వీర్రాజు, సర్కార్ బాషా, చిలుకూరు రామకృష్ణ, బత్తిన శ్రీధర్ పాల్గొన్నారు.

మూడు నెలల్లో కార్పొరేషన్ ఎన్నికలు

విశాలాంధ్ర-రాజమండ్రి సిటీ: రాజ మహేంద్రవరం నగర పాలక సంస్థ ఎన్నికలు మరో మూడు నెలల్లో నిర్వహిస్తారన్న సమాచారం తనకు ఉందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గుడా మాజీ ఛైర్మన్ గన్ని కృష్ణ వెల్లడించారు. స్థానిక గన్నీస్ శుభమస్తు కళ్యాణమండపంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గన్ని కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల పరీక్షల సమయంలో ఎన్నికలు నిర్వహించరాదన్న ఉద్దేశంతో పంచాయితీలు, స్థానిక సంస్థల ఎన్నికలను పదవ తరగతి పరీక్షలు పూర్తయ్యాక నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్దమవుతుందన్నారు. అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం కార్పొరేషన్ ఎన్నికులను కూడా జరిపించే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నారన్నారు. కార్పొరేషన్ ఎన్నికల జరగకుండా అడ్డుకోవాలని ఎవరూ చూడటం లేదని, ఎవరైనా అడ్డుకోవాలని చూసినా ఎన్నికలు ఆగవన్నారు. 2027లో గోదావరి పుష్కరాలు నేపథ్యంలో నగర పాలక సంస్థకు పాలకవర్గం ఉంటే బాధ్యతల్లో వారూ కూడా పాలు పంచుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. మేయర్ అభ్యర్థి విషయంలో కూటమిలోని మంత్రి దుర్గేష్, ఎంపి పురంధేశ్వరిలతో కూడా తాను మాట్లాడానని, కూటమి తరపున మేయర్ అభ్యర్థి టిడిపి నుండే ఉండాలన్న అభిప్రాయం వక్తం అయ్యిందన్నారు. అంతిమంగా కూటమి నిర్ణయించిన వారే అభ్యర్థిగా ఉంటారన్నారు.

మానవత స్వచ్ఛంధ సంస్థ సమావేశం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండల మానవత స్వఛరేద సంస్థ సమావేశం బుధవారం జరిగింది దేవరపల్లి గ్రామానికి చెందిన కేసిరాజు సీతారామయ్య స్వగృహంలో నిర్వహించిన సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించారు మండల సంస్థ అధ్యక్షుడు బండి సూర్యప్రకాశరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మానవత స్వఛత సంస్థ సభ్యులు మాట్లాడారు ఈ సందరరేగా మండల మానవతా సంస్థ అధ్యక్షుడు బండి సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ శాంతి రథం నిర్వహణ మానవతా స్వచ్ఛంధ సంస్థ బిల్డింగుకు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేస్తామని అన్నారు ఈ సందరరేగా మానవతా సంస్థ జిల్లా నాయకుడు బల్ల సూరి చక్రంను రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా నియమితులు కావడంతో బల్ల సూర్యచక్రమును దేవరపల్లి మండల మానవతా సంస్థ అధ్యక్షులు కార్యదర్శులు నేతలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మానవతా స్వఛరేద సంస్థ సీనియర్ నాయకులు కేశిరాజు సీతారామయ్య కేశిరాజు వెంకటరాజు కుమార్ తీగల లక్ష్మీనారాయణ పప్పు వెంకట రామారావు సున్న శివరామకృష్ణ ఆకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు 2026 జనవరి నెలలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు.

2025లో 15 శాతం నేరాలు తగ్గుముఖం : ఎస్పీ నరసింహ కిశోర్

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : 2024వ సంవత్సరంతో పోలిస్తే 2025వ సంవత్సరంలో 15 శాతం మేర నేరాలు తగ్గాయని జిల్లా ఎస్ పి డి.నరసింహ కిశోర్ అన్నారు. బుధవారం మధ్యాహ్నం స్థానిక జాంపేటలోని పోలీస్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 2025వ సంవత్సరానికి గాను వార్షిక నివేదికను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ క్రమంలో శారీరక నేరాలు 1.3 శాతం తగ్గాయని, ఆస్తి నేరాలు 5 శాతం పెరిగాయని, స్త్రీలపై జరిగే నేరాలు 7 శాతం తగ్గాయన్నారు. పోక్సో లైంగిక నేరాలు 4 శాతం తగ్గాయన్నారు. రోడ్డు ప్రమా దాలు 2025వ సంవత్సరంలో 14 శాతం పెరిగాయని, ఆర్థిక నేరాలు 15 శాతం తగ్గాయని, ఎస్సీ, ఎస్టీలపై నేరాలు 37 శాతం తగ్గాయన్నారు. అలాగే కార్కోటిక్స్, 25 శాతం, సైబర్ క్రైమ్, సోషల్ మీడియా నేరాలు 12 శాతం తగ్గాయన్నారు. శారీరక నేరాలు గత సంవత్సరంతో పోలిస్తే 1.3 శాతం తగ్గాయన్నారు. దొంగతనం కేసులు 0.5 శాతం పెరిగాయని, మహిళలపై జరిగిన నేరాలు గత సంవత్సరంతో పోలిస్తే 7 శాతం తగ్గగా, సిల్లలపై జరిగిన నేరాలు 4 శాతం తగ్గాయన్నారు. తప్పిపోయిన బాలురు 24 మంది ఉండగా, వీరిలో 22 మందిని ట్రేస్ చేయడం జరిగిందని, అలాగే, బాలికలు 141 మంది ఉండగా, వీరిలో 139 మంది బాలికలను ట్రుస్ చేయడం జరిగిందన్నారు. 2024 సంవత్సరంలో తప్పిపోయి దొరక వలసి ఉన్నవారిలో 67 మందిని 2025వ సంవత్సరంలో కనుగొన్నామన్నారు. అలాగే మహిళలు, పిల్లల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రాజమండ్రి అరన్ పరిధిలో 6స్పెషల్ పార్టీలు, 7 శక్తి టీమ్స్, స్టేషన్ రక్షక్ వాహనాలు, డయల్ 112 వాహనాలతో పగలు, రాత్రి వేళల్లో గస్తీ నిర్వహించడం జరుగుతు ందన్నారు. ప్రతీ రోజు రాత్రి వేళ రెగ్యులర్ నైట్ బీట్లతో పాటు 6 స్పెషల్ టీమ్ లు, ఒక శక్తి టీమ్. స్పెషల్ టు వీలర్ వాహనాలు పని చేస్తున్నాయన్నారు. వీకెండ్స్‌లో అదనంగా ప్రత్యేకమైన బీట్లు, క్రైమ్ బీట్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలు తమ సమస్యలు చెప్పుకోవడానికి వీలుగా ప్రతీ పోలీస్ స్టేషన్ లో మహిళా హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయా పనులన్నీ సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయడం వల్లనే సాధ్యమైందన్నారు. అలాగే ఇదే సమావేశంలో ఆయన తమ ఉద్యోగ సమయంలో విశేష ప్రతిభ కనబరచిన పోలీసు సిబ్బందికి ఆయన పురస్కారాలు అందించారు. అలాగే ఇదే కార్యక్రమంలో బదలీ పై వెళ్తున్న అడిషనల్ ఎస్ పి మురళీకృష్ణను ఈ సందర్భంగా ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - కడియం : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టియు) క్యాలెండర్ ను కడియం మండల ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్ బుధవారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఏకోపాధ్యాయ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలలలో ఆర్వో ప్లాంట్స్ ఏర్పాటు చేసి విద్యార్థులకు తాగునీరు అందించాలని కోరారు. అనుకూలంగా స్పందించిన ఎంపీపీ త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు పెరిగే విధంగా మరింత శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు వెలుగుబంటి నాని, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ చిలుకూరి ప్రభ, ఎస్టియు జిల్లా అధ్యక్షుడు ఎం లక్ష్మణ రావు, మండల అధ్యక్షులు సబ్బతి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ షరీఫ్, ఆర్థిక కార్యదర్శి సబ్బతి అబ్బులు, మహిళా అధ్యక్షురాలు బద్దె ఇందిర, గంగా భవాని, అలీ, సులేమాన్ జిల్లా నాయకులు బొర్రా వీర్రాజు, దాసరి శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రామసేన 2026 డైరీలు, క్యాలెండర్లు పంపిణీ

విశాలాంధ్ర-గోకవరం: నూతన సంవత్సర, సంక్రాంతి సందర్భంగా విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు తూర్పు గోదావరి జిల్లాలోని పలువురి ప్రజా ప్రతినిధులు, అధికారులను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. రాజ మండ్రి మాజీ డిప్యూటీ మేయర్, టిడిపి నాయకులు వాసురెడ్డి రాంబాబు, బాబీ, తూర్పుగోదావరి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్, కోరుకొండ డిఎస్పీ శ్రీకాంత్, రాజానగరం సీఐ వీరయ్య గౌడ్, ఎస్సైలు నారాయణమ్మ, సత్యనారాయణ, శ్రీ కుమార్‌లను మర్యాదపూర్వంగా కలిసి, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి, రామసేన 2026 డైరీ, క్యాలెండర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్నదొర, కరిబండి వెంకటేశ్వరరావు, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, నాగ రమేష్, చింతల కన్నారావు, తాటికొండ సురేష్, మండే గౌతమ్, అంబటి శ్రీను, నందూరి దుర్గారావు, కాకర దుర్గారావు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర బి నల్లజర్ల : తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం సుభద్ర పాలెం గ్రామంలో 8 నెలల క్రితం పామాయిల్ తోటలో గెలలు కోస్తూ కరెంట్ షాక్ తగిలి మృతి చెందిన తిప్పన బోయిన శ్రీను మృతి చెందాడు. ఆయన కుటుంబానికి త్రీ ఆఫ్ ఆయిల్ ఫామ్ యాజమాన్యం రూ.5 లక్షల రూపాయలు చెక్కును గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు చేతులు మీదుగా మృతుని భార్య తిప్పన బోయిన సుధారాణికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నందున నివారణ చర్యలు నిమిత్తం కార్బన్ పోల్స్ సరఫరా చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడి తదుపరి చర్యలు తీసుకుంటానని పామాయిల్ గెలలు కోసే కార్మికులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో త్రీ ఎఫ్ ఆయిల్ పామ్ జనరల్ మేనేజర్ విజయ్ ప్రసాద్ , డీజీమ్ సూర్యారావు, ఫ్యాక్టరీ మేనేజర్స్ నవీన్ , విశాల్ డి. శ్రీనివాస్. తెలుగుదేశం నాయకులు శ్రీనివాసులు, చిల్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

న్యూయర్ వేడుకలు ఆనందంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర-నల్లజర్ల : గోపాలపురం నియోజకవర్గంలోని ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సూచించారు. సందరరేగా నియోజకవర్గంలోని నాయకులకు, అధికారులకు, కార్యకర్తలకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తాను వ్యక్తిగత కారణాలవల్ల అందుబాటులో ఉండలేనని ఈ విషయాన్ని నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు గమనించాలని పేర్కొన్నారు. నూతన సంవత్సరాన్ని ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.రాబోయే నూతన సంవత్సరం గోపాలపురం నియోజకవర్గ ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, శాంతి సమృద్ధిని అందించాలని ఆయన హృదయపూర్వకంగా కోరుకున్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర-పెరవలి : తూర్పు గోదావరి జిల్లా పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామంలో బుధవారం ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ, కే ఉమా రాజ్యలక్ష్మి పద్మజ, తాహిల్దార్. కె. నిరంజన్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

భాస్కర్లుకు మంత్రి దుర్గేష్ పరామర్శ

విశాలాంధ్ర - నిడదవోలు : నిడదవోలు మండలం రావిమెట్ల గ్రామం శంకరాపురం పీఏసీఎస్ అధ్యక్షులు పోల్నాటి లీలాభాస్కర్లు ఇటీవల ఆరోగ్య సమస్యలతో శస్త్రచికిత్స చేయించుకుని సగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న మంత్రి దుర్గేష్ భాస్కర్లను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, త్వరితగతిన పూర్తి స్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు. మండల జనసేన పార్టీ అధ్యక్షులు రంగా రమేష్, పోలిరెడ్డి వెంకటరత్నం పాల్గొన్నారు.

పెంచిన పింఛన్ల ఘనత ఎన్డీయేదే

విశాలాంధ్ర-తాళ్లపూడి: ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్టీఆర్ భరోసాపింఛను మొత్తాన్ని పెంచి ఇచ్చామని, టి.మెట్ట గ్రామ సర్వతోభివృద్ధికి కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. దీనిలో భాగంగా తాళ్ళపూడి మండలం తిరుగుడుమెట్ట గ్రామంలో వృద్ధాప్య, వితంతు, వికలాంగులకు, మత్స్య కారులకు ఎమ్మెల్యే పింఛన్లు పంపిణీ చేసారు. దశలవారీగా రోడ్స్, డ్రైన్స్ నిర్మాణం చేపడతామని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. గ్రామంలో ఎం.ఆర్ జి ఎస్ ద్వారా మంజూరైన రూ.30 లక్షలు విలువైన సి.సి రోడ్డుపనులకు ఎమ్మెల్యే శంకు స్థాపన చేసారు. గ్రామానికి వచ్చిన ఆయన ఐటీసీ కంపెనీ అందించిన ఒక్కటి 25 వేలు రూపాయలు విలువైన 30 బెంచీలును ఆయన సందర్శించారు. మండల పరిషత్ ఉన్నత పాఠశాలకు విచ్చేసిన ఆయన ముందుగా దాత అన్నమరెడ్డి సత్తిబాబు బహుకరించిన స్కూల్ మెయిన్ గెట్ ను ప్రారంభించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. వండిన పదార్థాలను ఆయన పరిశీలించారు. పాఠశాలల అభివృద్ధికి సహకారం అందిస్తున్న ఐ.టి.సి కంపెనీ చర్యలను ఎమ్మెల్యే ముప్పిడి అభినందించారు. కొవ్వూరు ఏ.ఎం.సి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, స్కూల్ ఎచ్.ఎం ఎస్.ఎల్ శాస్త్రి, ఐ.టి.సి మేనేజర్ సత్య నారాయణ, వెంకట రమణ, అన్నమరెడ్డి సత్తిబాబు, ఎన్డీయే కూటమి నాయకులు కొప్పాక జవహర్, వేములపల్లి దుర్గ ప్రసాద్, ఏసులంక తాతారావు, వడ్డీ ప్రేమ కుమార్, రాయుడు మధుబాబు, మొదలవలస వెంకట్రావ్, ఐనపర్తి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర -కొవ్వూరు: కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలోతెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఏఎంసి డైరెక్టర్ జొన్న బాలకృష? గ్రామ కమిటీ అధ్యక్షుడు బొల్లా నాగరాజు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లను బుధవారం ఉదయం నుండి పంపిణీ చేశారు. ఒకటో తారీకు సెలవు దినం సందరరేగా ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు.ఐ పంగిడి గ్రామంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు లబ్ధిదారులతో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు సకాలంలోపెన్షన్లు అందేలా చేస్తున్నారని ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారని తెలిపారు. సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పార్కుల సుందరీకరణపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : ప్రజలకు అసౌకర్యం కలగకుండా నగరంలో పార్కుల సుందరీకరణకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు కమిషనర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. బుధవారం ఉదయం మోరంపూడి రోడ్డులోని తెలుకుల వారి చెరువు పార్కును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వాకర్లతో మాట్లాడి పార్కులో సదుపాయాలపై ఆరా తీశారు. మరమ్మతులకు గురైన జిమ్ పరికరాలను తక్షణమే రిపేర్లు చేయించాలని, చిన్నారులకు ఆట పరికరాలను ఏర్పాటు చేయవలసిందిగా సంబంధిత అధికారులకు సూచించారు. వర్షాల సమ యంలో ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా షెడ్లను ఏర్పాటు చేయాల న్నారు. మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా ఉండాలని పార్కులో ఎక్కడా అపరిశుభ్రత లేకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అలాగే నగర ప్రజలకు ఆరోగ్యంతో పాటు చక్కటి ఆహ్లాదాన్ని పంచే విధంగా అన్ని పార్కులను వినియోగంలోకి తీసుకు వచ్చి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఈఈ మాధవి, ఎంహెచ్ఓ వినూత్న, ఇతర సిబ్బంది ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-రాజమండ్రి సిటీ : ఈవేళ సాయంకాల దిన పత్రికను గత 16వ సంవత్సరాలుగా దిగ్విజయంగా తీసుకురావడం అభినందనీయమని వక్తులు పేర్కొన్నారు. స్థానిక ఆనం రోటరీ హాలులో బుధవారం మధ్యాహ్నం ఈవేళ సాయం కాల దిన పత్రిక కేలండర్ ఆవిష్కరణ కార్యక్రమంజరిగింది. సామాజిక వేత్త పట్టపగలు వెంకట్రావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ, ఈ పత్రికను దిగ్విజయంగా తీసుకు వస్తున్న శ్రీనివాస్ యాదవ్ అకుంఠిత దీక్షను కొనియాడారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్య ప్రకాశరావు, రుడా మాజీ చైర్మన్ మేడపాటి షర్మిలా రెడ్డి, వైసిపి సీనియర్ నేత జక్కంపూడి విజయ లక్ష్మి, శివరామ సుబ్రహ్మణ్యం, సీనియర్ జర్నలిస్టులు పార్థసారథి, శ్రీరామమూర్తి, చంద్ర శేఖర్, తదితరులు పాల్గొని ప్రసంగించారు. పలువురు స్థానిక నేతలు పాల్గొని శ్రీనివాస్ యాదవ్ పత్రీకా రంగంలో చేస్తున్న సేవలను కొనియాడారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర -నల్లజర్ల : ప్రజా సంక్షేమమే ఎన్డీఏ కూటమి లక్ష్యమని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు అన్నారు నల్లజర్ల మండలం ప్రకాశరావు పాలెం గ్రామంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో. ఏఎంసీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మ రాజు, గ్రామ సర్పంచ్ కొత్తూరి జాన్ విక్టర్ బాబు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ముందస్తు పెన్షన్లు పంపిణీ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - సీతానగరం: కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రణాళికతోనే ముందస్తు పెన్షన్లు పంపిణీ లబ్ధిదారుల కళలలో ఆనందం చూసాం అని రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మండలంలో బొబ్బిల్లంక గ్రామంలో ఎంపిడిఓ ఎమ్ భారతి ఆధ్వర్యంలో పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్వయంగా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష? మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం శ్రీ కొణిదెల పవన్ కళ్యణ్ ఆదేశాల మేరకు రాజానగరం నియోజకవర్గంలో పలువురు లబ్ధిదారులకు స్పౌజ్ పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. నూతన సావంత్సరం పెన్షన్లు లబ్ధిదారుల కళలలో ముందస్తు ప్రణాళికతో లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో సుఖంగా ఉండాలని అందరికీ నూతన సవంత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరానికి ముస్తాబైన శ్రీ సత్య దేవా నర్సరీ



విశాలాంధ్ర - కడియం : కడియం మండలం, కడియపులంక శ్రీ సత్యదేవా నర్సరీ నూతన సంవత్సర వేడుకలకు ముస్తాబయింది. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సుమారుగా నలభై ఐదు వేల మొక్కలతో అందమైన కూర్పును ఏర్పాటు చేశారు. నూతన సంవత్సరం, సంక్రాంతి, రిపబ్లిక్ డే, ఉగాది, స్వాతంత్ర్య దినోత్సవం, దసరా వంటి అనేక సందరాలేలో ఈ నర్సరీలో వనకూర్పును ఏర్పాటు చేస్తారు. అటువంటి నర్సరీలో 2026 కొత్త సంవత్సర శుభాకాంక్షలు సృజనాత్మకంగా అందించారు. సందర్శకుల కోసం మొక్కల కూర్పును జనవరి చివరి వరకు నర్సరీలో ఉంచు తున్నట్లు ఆయన తెలిపారు.

సీఐ విశ్వంకు ఉత్తమ ప్రతిభ అవార్డు

విశాలాంధ్ర-కొవ్వూరు: విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కన బరిచిన కొవ్వూరు పట్టణ సీఐ పీ.విశ్వం బుధవారం తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ నుంచి 2025 సంవత్సరం ఉత్తమ ప్రతిభ అవార్డును అందుకున్నారు. నేర పరిశోధన నేరస్తులను పట్టుకోవడంలో విశేష ప్రతిభ కనబరిచినందుకు ఈ గౌరవం దక్కింది ఈ ఏడాది పొడవునా చూపిన అత్యుత్తమ పని తీరుకు గాను ఈ అవార్డు దక్కించుకున్నారు ఇప్పటికే రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన ఏబిసిడి అవార్డు పొందిన విశ్వం ఈ సందర్భంగా ఎస్పీ డి.ఎస్.పి సిఐ ఎస్సైలు పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

రేపు అంధ విభిన్న ప్రతిభావంతుల జిల్లా స్థాయి ఆటల పోటీలు

విశాలాంధ్ర - కాకినాడ : ఈ నెల నాలుగో తేదీన ప్రపంచ బ్రెయిలీ డే, 217వ లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు పురస్కరించుకుని అంధ విభిన్న ప్రతిభావంతులకు జిల్లా స్థాయి ఆటల పోటీలు రెండో తేదీన కాకినాడలోని ఎన్ఎఫ్సీఎల్ రోడ్డులో ఉన్న జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్‌లో నిర్వహించనున్నారు. ఆసక్తి గల అంధ విభిన్న ప్రతిభావంత విద్యార్థులు, ప్రత్యేక పాఠశాలలలో విద్యానభ్యాసించు చున్న విద్యార్థులు, అంధ విభిన్న ప్రతిభావంత సంక్షేమ సంఘాల వారు, అంధ విభిన్న ప్రతిభావంత ఉద్యోగులు, అంధ విభిన్న ప్రతిభావంతుల కొరకు పని చేయుచున్న స్వచ్ఛంద సేవ సంస్థల వారు అందరూ పాల్గొనవచ్చు. కావున అంధ విభిన్న ప్రతిభావంతులకు నిర్వహించు జిల్లా స్థాయి ఆటల పోటీలలో పాల్గొనదలచిన వారు 2వతేదీ కన్నా ముందుగా జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్‌కు వచ్చి సంభందిత కోచ్‌లను సంప్రదించి, పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకుని, ఆటల పోటీల పోటీల నందు పాల్గొన వలసినదిగా కోరారు. జిల్లాలో గల అంధ విభిన్న ప్రతిభావంతులు అందరు ఈ ఆటల పోటీల నందు పాల్గొని విజయవంతం చేయవలసినదిగా కోరారు.

అధికారులు లేరని కౌన్సిల్, బడ్జెట్ సమావేశాలు వాయిదా

కో ఆప్షన్ పదవికి మన్యం రాజీనామా

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం, బడ్జెట్ సమావేశం అధికారులు లేరనే నెపంతో సమావేశాన్ని వాయిదా వేయాలని కౌన్సిల్ సభ్యులు కోరి సమావేశం వాయిదా వేశారు. మున్సిపల్ కౌన్సిల్, బడ్జెట్ సమావేశాలు సామర్లకోట మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి అధ్యక్షత వహించి సమావేశం నిర్వహించేందుకు చూడగా కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ అధికారులు పూర్తిగా హాజరు కాలేదని సమావేశాన్ని వాయిదా వేయించారు. గత రెండు సమావేశాలు చైర్ పర్సన్ కౌన్సిలర్ల మధ్య నెలకొన్న అవిశ్వాస తీర్మానం తదితర అంశాలపై వాయిదా పడుతూ వచ్చినప్పటికీ మూడో సమావేశంలో జరుగుతుందని అనుకున్నప్పటికీ అధికారులు లేరన్న నెపంతో సమావేశాన్ని వాయిదా వేయించడం అభివృద్ధి పనులకు మరియు బడ్జెట్ ఆమోదానికి ఈ సమావేశం నోచుకోలేదు. మునిసిపల్ కౌన్సిల్ సభ్యుడు సీనియర్ నాయకుడు మన్యం చంద్రరావు తన కో ఆప్షన్ పదవికి వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి కమిషనర్ శ్రీవిద్యకు రాజీనామా పత్రం అందజేశారు.

సామర్లకోట మండలం ఇకపై పెద్దాపురం డివిజన్‌లోనే

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మండలమును పెద్దాపురం రెవెన్యూ డివిజన్లోకి మార్చుతూ గురువారం 31 తేదీన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గెజిట్ ప్రచరణ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల పునర్నిర్మాణంలో భాగంగా కాకినాడ జిల్లా పెద్దాపురం నియో జకవర్గంలోని పెద్దాపురం మండలం రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉం డగా సామర్లకోట మండలం మాత్రం కాకినాడ రెవెన్యూ డివిజన్లలో ఇప్పటివరకు కొనసాగింది నెల ముందు ప్రభుత్వం విడుదల చేసి సామర్లకోట మండలాన్ని పెద్దాపురం పెద్దాపురం రెవిన్యూ డివిజన్లోకి మార్చేందుకు అభ్యంతరాలను స్వీకరించింది. మొత్తంగా సామర్లకోట మండలాన్ని పెద్దాపురం రెవెన్యూ డివి జన్‌లోకి మార్చేందుకు 31వ తేదీ గురువారం గజిట్ ప్రచురణా చేసింది. దీనిపై పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణి ఒక ప్రకటన చేస్తూ బుధవారం నుండి సామర్లకోట మండల పరిధిలోని గ్రామాలు పెద్దాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోనికి వచ్చుని, సదరు మార్పును సామర్లకోట మండల గ్రామాలా ప్రజలు గమనించి, మీ మీ గ్రామాలలో గల సాధారణ పరిపాలనకు సంబంధించిన పనులకు, శాఖాపరమైన పనులకు పెద్దాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోని అధికారులను సంప్రదించ వలసినదిగా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పెద్దిపాలెం ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం ప్రభుత్వ స్కూల్ అభివృద్ధికి తన వంతు సాయం అందిస్తానని టీడీపీ నేత రెడ్డి అమర్నాథ్ తెలి పారు. బుధవారం పెద్దిపాలెం లో ప్రభుత్వ స్కూల్ విద్యా ర్థులకు కంప్యూటర్ విద్య నేర్చుకు నేందుకు ఆయన కం ప్యూటర్ స్కూల్ ప్రధా నోపా ధ్యాయుడు కోడి శ్రీనివాసరా వుకు అందించారు. ఈ సందర్భంగా అమర్నాథ్‌కు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ యువ నాయకులు లొండ వెంకటేష్ పాల్గొన్నారు.

శాంతినికేతన్‌లో న్యూ ఇయర్ వేడుకలు

విశాలాంధ్ర - రాజోలు : పొదలాడ శాంతినికేతన్ స్కూల్‌లో న్యూఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేసిన రంగవల్లులు అందరినీ ఆకర్షించాయి. ఈ సందర్భంగా కరెస్పాండంట్ బి నాగరాజు నూతన సంవత్సర కేక కట్ చేసి విద్యార్థులు, ఉపాధ్యాయులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో అందరూ సుఖ, సంతోషాలతో జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సెక్రటరీ ప్రసన్న లక్ష్మి, ప్రిన్సిపాల్ కేవివి ఎస్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తెల్లవారకముందే పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర - సామర్లకోట : ప్రతి నెల ఒకటో తేదీన అందించే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఒక రోజు ముందుగానే 31వ తేదీ గురువారం ఆయా పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ సామర్లకోట పట్టణంలోని అన్ని వార్డుల్లోనూ ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించగా 19వ వార్డులో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ దేవల్ల జయలక్ష్మి తన భర్త శివప్రసాద్‌తో కలిసి ఇంటింటికి తిరుగుతూ పెన్షన్లు పంపిణీ చేశారు. పెన్షన్ దారుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దేవల్ల జయలక్ష్మి శివప్రసాద్ మాట్లాడుతూ పతినెల ఒకటో తేదీన ఎన్టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసేటప్పుడు దివ్యాంగులు, వృద్ధాప్యంలో ఉన్న పెద్దవారు, వితంతు మరియు ఒంటరి మహిళల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని ప్రతినెలా అందించే ఈ పెన్షన్ డబ్బులతో నెల మొత్తం వారి అవసరాలు తీర్చుకునేందుకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నిడదవోలు వీరాజు, గారపాటి విజయ్ రాజు, సచివాలయ ఉద్యోగులు, తదితర తెలుగుదేశం కూటమి నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి కాకినాడ జిల్లా

చోరీ కేసులో నిందితుడు అరెస్ట్

విశాలాంధ్ర - కరప : చోరీ కేసులో నిందితుడిని 24గంటల్లో పట్టుకుని అరెస్ట్ చేశారు. చోరీకి పాల్పడిన వ్యక్తితో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా అడిషనల్ ఎస్పీ మాలీష్ పాటిల్ దేవరాజ్ హాజరై మాట్లాడుతూ దర్యాప్తు అధికారులు సిఐ చైతన్య కృష్ణ, ఎస్సై సునీతను అభినందించారు. చోరీసొత్తును స్వాధీనం చేసుకున్నారు. దొంగతనాలకు ఆల్పడితే ఎవరినీ ఉపేక్షించేది లేదని దేవరాజ్ తెలిపారు.

జగన్నాథపురం ఉప్పుటేరులో రెండు రోజుల బోట్ రేసింగ్ ర్యాలీ

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జగన్నాధపురం వద్ద ఉప్పుటేరులో జనవరి నెలాఖరులో రెండు రోజుల పాటు ప్రతి ష్టాత్మకంగా బోట్ రేసింగ్ ర్యాలీ నిర్వహిం చనున్నట్లు కాకినాడ నగర పాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్‌విపి సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఉదయం ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్‌విపి సత్యనారాయణ నగర పాలక సంస్థ అధికారులతో కలిసి జగన్నాధ పురం వద్ద రెండు వంతెనల మధ్య ఉన్న పార్కు ప్రాంగణాన్ని సందర్శించారు. అక్కడ చేపట్టిన పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరి శీలించారు. అనంతరం ఎన్టీఆర్ బ్రిడ్జి మీదుగా చంద్రిక థియేటర్ వైపు ఉన్న వంతెన వరకు పరిసరాలను నడుచుకుంటూ పరిశీలించి, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై ఎస్‌ఈ పి వెంకట్రావుతో చర్చిం చారు. తదనంతరం జగన్నాధపురం వంతెన పైకి చేరుకొని, రెండు వంతెనల మధ్య బోట్ రేసింగ్ ర్యాలీ నిర్వహణకు అనుకూలమైన ప్రదేశాన్ని పరిశీలించి, వీక్షణ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ర్యాలీ నిర్వహ ణకు తక్షణమే చేపట్టవలసిన కార్యాచరణపై అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ కమిషనర్ సత్యనారా యణ మాట్లాడుతూ, సంక్రాంతి పండగను పురస్కరించుకొని జనవరి నెలాఖరిలో రెండు రోజుల పాటు బోట్ రేసింగ్ ర్యాలీని ఘనం గా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ముందుగానే పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకుం టున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కెటి సుధాకర్, ఎస్‌ఈ పి వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డా పృథ్వీచరణ్, డీఈ కనకరావు, ఆదినారాయణ, శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర - అల్లవరం : రాబోయే నూతన సంవత్సరం-2026 వేడుకలను ప్రజలందరూ శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించుకోవాలని అల్లవరం ఎస్సై బి సంపత్ కుమార్ విజ్ఞప్తి చేశారు. వేడుకల పేరుతో చట్ట నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని ఆయన స్పష్టం చేశారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజా శాంతి, భద్రతలను పరిరక్షించేందుకు పోలీస్ శాఖ విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేపట్టిందని, ప్రజలు తప్పనిసరిగా పోలీసుల సూచనలు, ఆదేశాలను పాటించాలని ఎస్‌ఐ కోరారు. డిసెంబరు 31 రాత్రి బహిరంగ ప్రదేశాలు, రహదారులపై నూతన సంవత్సర వేడుకలు నిర్వహించ రాదన్నారు మద్యం సేవించి వాహనాలు నడప డం నేరం. మండలంలో ప్రత్యేక డ్రంకన్ డ్రైవ్ నిర్వహించి, పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని, డ్రైవింగ్ లైసెన్సులను శాశ్వతంగా రద్దు చేసే చర్యలు చేపడతామని హెచ్చరించారు. అతివేగం, బైక్ రేసింగ్, ప్రమా దకరంగా వాహనాలు నడపడం, సైలెన్సర్లు తొల గించి భారీ శబ్దాలు చేయడం, అనవసరంగా హారన్‌లు మోగించడం వంటి చట్టవ్యతిరేక చర్య లకు పాల్పడితే కేసులు నమోదు చేసి వాహనా లను సీజ్ చేస్తామనీ డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి నిర్ణీత సమయం వరకే ప్రజలు బయట తిరిగేందుకు పోలీస్ శాఖ తరపున అనుమతి స్తుందన్నారు. మైనర్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు వయస్సు నిండని పిల్లలకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులు, వాహన యజమానుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామనీ హెచ్చరించారు.

సంక్షేమం, అభివృద్ధి దిశగా కూటమి పాలన : డాక్టర్ చప్పిడి

విశాలాంధ్ర - కాకినాడ : సంక్షేమం అభివృద్ధి దిశగా కూటమిపాలన సాగుతుం దని ఆంధ్ర రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకు పోతుందని రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ డెవల ప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. అలాగే పంచాయతీరాజ్ అభి వృద్ధిలో పవన్ కళ్యాణ్ తనదైన రీతిలో విశేషంగా అనేక సంస్కర ణలు తీసుకువచ్చి పనిచేస్తూ ఉన్నారు. అలాగే మన జాతీయ ప్రధాన కార్యదర్శి ఐట, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యా రంగంలో అనేక సంస్కరణ తీసుకువచ్చి తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్తకు నేనున్నాను అనే భరోస నిస్తూ ముందుకు సాగుతున్నారు. 2025 సంవ త్సరంలో మన ప్రభుత్వం వచ్చి నప్ప టి నుంచి 900 కోట్ల రూపాయలతో గుం తలు లేని రాష్ట్రంగా మన ఆంధ్రప్రదేశ్‌ను ర్చిదిద్దారు. సంక్షేమము అభివృద్ధి రెండు సమబాలలో అభివృద్ధి చేస్తూ చంద్రబాబు నాయుడు దీటైన కూటమి పాలన సాగిస్తూ ఒక వెజినరీ లీడర్‌గా అయిన అవార్డ్స్ కూడా పొందారు. అలాగే యోగా ఆంధ్రా కార్యక్ర మంలో జరిగింది. ఈ విధంగా కూటమి పాలన 25లో అనేక విధాలుగా ఆంధ్ర రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రగా ముందుకు సాగుతూ చంద్రబాబు నాయుడు జనరంజక పాలన చేస్తున్నారు. భవిష్యత్తులో రాష్ట్రం ఇంకా మరిన్ని ప్రగతి కార్యక్రమాలతో ముం దుకు వెళ్లి కూటమికి ఇంకా మంచి పేరు వస్తుం దని ప్రతి తెలుగుదేశం కుటుంబ సభ్యుడు కష్టపడి పని చేయాలని చేద్దామని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు కోరారు.

జర్నలిజంలో టీకే లక్ష్మణరావు సేవలు ఎనలేనివి

సంతాప సభలో పాత్రికేయులు, పలు అధికారుల నివాళి

విశాలాంధ - ప్రత్తిపాడు : జర్నలిజానికి జీవితం అంకితం చేసిన మహనీయుడు సీనియర్ జర్నలిస్ట్ టీ కే లక్ష్మణరావుని ప్రత్తి పాడు మండల నాయకులు అధికారులు కొనియాడారు. అనారోగ్యం తో మృతి చెందిన ప్రత్తిపాడు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు టీకే లక్ష్మణరావు సంతాప సభను బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణరావు చిత్రపటానికి ఎంపీపీ జి క్రాంతి సుధాకర్ పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అలాగే ఎంపీడీవో ఎంవిఆర్ కుమార్ బాబు సీని యర్ జర్నలిస్టులు కొత్తూరు బాబురావు, చిలకమర్తి సాయిప్రసాద్, అఖిలపక్ష నాయకులు సింగిలిదేవి సత్తిరాజు, ధర్మాలకోట శ్రీను, మదినే దొరబాబు, బెహరా దొరబాబు, రొంగల ఈశ్వరరావులు లక్ష్మణరావు చిత్రపటానికి పూలమా చేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిజ రంగంలో అంచలంచెలుగా ఎదిగి, ఎడిటోరియల్ బోర్డు (సెంట్రల్ స్థాయి డెస్క్) స్థాయి వరకు చేరి, తోటి జర్నలిస్టులకు ఎనలేని సేవలు అందించారన్నారు. 42 సంవత్సరాల పాటు జర్నలిజం వృత్తిలో లక్ష్మణరావు కొనసాగి ఎం దరో వ్యక్తులను జర్నలిస్టులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. ప్రత్తి పాడులో యూత క్లబ్‌ను ఏర్పాటు చేసి పరిసర గ్రామాలలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని, వక్తలు తెలిపారు. లక్ష్మణరావు మృతి జర్నలిజం రంగానికి తీరనిలోటని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో ప్రగడ రామకృష్ణ, ప్రెస్ క్లబ్ సభ్యులు గుబ్బల శివశంకర్, గళ్ళ కృష్ణ మోహన్, బూతుకూరి బాలకృష్ణ డిప్యూటీ ఎంపీడీవోలు కాశీ విశ్వ నాథ్, ఉషారాణి , ప్రత్తిపాడు పంచాయితీ కార్యదర్శి జ్యోతుల పద్మ రాజు, మండలకార్యదర్శులు అభిమానులు స్థానికులు పాల్గొన్నారు.

డిప్యూటీ డైరెక్టర్ నాగార్జునకు ఘన సత్కారం

విశాలాంధ - కాకినాడ : సమాచార పౌర సంబంధశాఖలో వివిధ హెూదాల్లో ప్రజలకు సమాచార సేవలు, మీడియాకు సంక్షేమ కార్యక్రమాల వివరాలను అందించే అవకాశం తనకు లభించిన అదృష్టమని, వృత్తిపరంగా ఎనలేని సంతృప్తి నిచ్చిందని ఆశాఖ డిప్యూటీ డైరెక్టర్ డి నాగార్జున తెలిపారు. బుధవారం పదవీ విరమణ చేసిన సమాచార పౌర సంబంధశాఖ, డిప్యూటీ డైరెక్టర్, కాకినాడ డి నాగార్జునను స్థానిక రామారావు పేటలోని జడ్పీ కళ్యాణ మండపంలో సమాచారశాఖ సిబ్బంది, మీడియా ప్రతినిధులు, జిల్లా అధికారులు, బంధుమిత్రులు ఘనంగా సత్కరించి, ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి కాకినాడ ఆర్డిఓ ఎస్ మల్లిబాబు, పశుసంవర్ధక శాఖ జెడి కృష్ణారావు, డిఈఓ పిల్లి రమేష్, సాంఘిక సంక్షేమ శాఖ జెడి శోభారాణి, ఎల్డియం సిహెచ్ఎస్వి ప్రసాద్, తూనికల కొలతలు డిసి జనార్ధనరావు, డ్వామ ఎపిడి ఎం భానుప్రకాష్ పలువులు జిల్లా అధికారులు హాజరై పదవీ విరమణ చేసిన డిడి నాగార్జున చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మల్లిబాబు మాట్లాడుతూ సౌమ్యం, స్నేహశీలతలకు మారుపేరుగా నిలిచి మీడియాకు, జిల్లా యంత్రాంగానికి డిడి నాగార్జున తలలో నాల్కలా నిలిచి సమర్ధవంతమైన సేవలు అందించారన్నారు. తన అపార అనుభవం, అవగాహనలతో సమజానికి సేవలు కొనసాగించాలని కోరారు. మీడియా ప్రతినిధులు టి మధుసూధనరావు, ఎస్ శివ న్నారాయణరెడ్డి, పిఎస్ఎం కృష్ణంరాజు, బిఎఎన్ వర్మ, ఎంవి శివ రామకృష్ణ, బొడ్డు వెంకటరమణ తదితరులు ఆయన మీడియాకు అందించిన నిరుపమాన సేవలకు ధన్యవాదాలు తెలియజేశారు. తాను నిర్వహించిన పదవులను విలువలు, నిబద్ధతలుతో సమర్ధవం తంగా నిర్వహించి వాటికి వన్నెతెచ్చారని, తోటి అధికారులకు, సిబ్బందికి ఆదర్శంగా నిలిచారని ఆయన మిత్రులు, ఆప్తులు కొని యాడారు. సమాచార శాఖ అధికారులు కె లక్ష్మీనారాయణ, ఎఈఐఈ సి బాబూరావు, డివిజనల్ పిఆర్ఓలు పి రవి, ఎంఎల్ఆచారి, ఎవి సూపర్ వైజర్లు శ్రీనివాస నెహ్రూ, జిడి రాజు, జోన్-1,2 జిల్లాలలో పనిచేస్తున్న, విశ్రాంత సమాచార శాఖ సిబ్బంది పదవీ విరమణ చేసిన డిడి నాగార్జునతో తమ అనుబం ధాలను అందరితో పంచుకున్నారు. ఈ సంద ర్భంగా పదవీ విరమణ చేసిన డిడి నాగార్జున ఉద్యోగ ప్రస్థానంలో మధుర జ్ఞాప కాలను నింపిం దన్నారు. తనకు అండగా నిలిచి ప్రోత్సహించిన జిల్లా కలెక్టరు, జిల్లా అధికారులు, సమాచార శాఖ ఉన్నతాధికారులు, సహచర సిబ్బంది, మీడియా మిత్రులు,అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాంలో సీనియర్ అసిస్టెంట్ ఎస్‌కెబి అహ్మద్, పీఆర్ఓ ఎస్ అజయ్, టైపిస్ట్ కె భారతి, జూనియర్ అసిస్టెంట్ ఆర్ఎస్ కుమార్, రికార్డు అసిస్టెంట్ టి వెంకటేశ్వరరావు, ఫోటో గ్రాఫర్ సీహెచ్ నరేశ్ బాబు, వీడియోగ్రాఫర్ ఐ నాగార్జున ఇతర సిబ్బంది జె సతీష్ బాబు, కె గోపి, కె లక్ష్మి, డీ సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : నియోజకవర్గం 29వ వార్డులో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ అమలకంటి బలరాం మాట్లాడుతూ "నూతన సంవత్సరం రాకముందే అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు అందించడం ప్రభుత్వ సంక్షేమ దృక్పథానికి నిదర్శనం. ఎన్టీఆర్ భరోసా పథకం వృద్ధులు, వికలాంగులు, పేద కుటుంబాలకు నిజమైన భరోసాగా నిలుస్తోంది అని అన్నారు. ప్రతి అర్హుడికి ఎవ్వరిని వదిలేయకుండా పెన్షన్లు అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నాం అని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోంది అని అన్నారు. ఈ సందర్భంగా గదుల సాయిబాబా, కోక్లస్టర్ సాగర్, వార్డ్ ఇంచార్జి అమలకంటి బలరామ్, పినిశెట్టి శ్రీనివాసరావు చిన్న, చింతలపూడి రవికుమార్, కో ఇంచార్జి చింతలపూడి మణికంఠ, కన్వీనియన్స్ పట్నాల సూర్య ప్రకాష్, కంటస్ పూర్తి రామచంద్ర రాజు, బండి బుజ్జి, చెక్కభొలి బుజ్జి, వీరబాబు, కోన పద్మావతి, కరకవలస వీర నాగమణి, గొల్లపూడి మంగ దుర్గ శ్రీదేవి, కరకవలసి పద్మావతి, తమ్మన సూరిబాబు, కూటమి సభ్యులు కలిసి పెన్షన్ దారులకు అందజేస్తూ మన ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల వివరాలు ప్రయోజనాలు అందరికీ వివరించారు.

విశ్వహిందూ పరిషత్ అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేసిన వ్యక్తి మేక సుబ్బారావు

విశాలాంధ్ర - గండేపల్లి : హిందూ మతం ప్రచారం కోసం అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి జిల్లా విశ్వహిందూ పరిషత్ మాజీ అధ్యక్షుడు మేక సుబ్బారావు అని ఆర్ఎస్ఎస్ నాయకులు కొని యాడారు. గండేపల్లి మండలం జెడ్ రాగంపేట పరిణయ ఫంక్షన్ హాల్‌లో బుధవారం విశ్వహిందూ పరిషత్ మాజీ అధ్యక్షులు మేక సుబ్బారావు దశదినకర్మ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ నాయకులు, విశ్వహిందూ పరిషత్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్య రామ మందిరం కోసం ఇటుకలను సేకరించి అయోధ్య పంపించిన మహెూన్నత వ్యక్తి సుబ్బారావు అని అన్నారు. హిందూ పరిషత్ నిర్మాణం కోసం, దాని ఔనత్యం కోసం పోరాడిన వ్యక్తి ఈయనని అన్నారు. ఆయన మన మధ్య లేకపోవడం హిందూ సమాజానికి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేక సుబ్బారావు కుమారుడు వైద్యుడు గంగాధర్ రావు, ఆర్ఎస్ఎస్ నాయకులు ఓలేటి సత్యనారాయణ,ఖండవల్లి సూర్యనారాయణలు, విశ్వహిందూ పరిషత్ నాయకులు శివశంకర్, చిక్క సత్యనారాయణ, ముత్యాల గంగాధర్ కటకం కిరీటి, సుబ్బారావు స్వామి నాగేంద్ర చౌదరి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంకంపాలెం గ్రామంలో విఘ్నేశ్వర స్వామికి వెండి తొడుగు సమర్పణ

విశాలాంధ్ర - ఆత్రేయపురం : ఆత్రేయపురం మండల కేంద్రంలోని అంకంపాలెం గ్రామంలో ఉన్న స్టేజి సమీపంలోని ఆలయంలో కొలువై ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామికి నాలుగు కేజీల వెండితో ప్రత్యేకంగా వెండి తొడుగు (కవచం) చేయించి సమర్పించారు. ఈ వెండి తొడు గును కీర్తిశేషులు లక్ష కరుటూరి లక్ష్మణరావు, సుబ్బయ్య దంపతుల కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో చేయించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, గ్రామ ప్రజలందరికీ శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని అలంకరించారు. వెండి తొడుగుతో స్వామివారు మరింత శోభాయ మానంగా దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి అంకంపాలెం గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు హాజరై దాతల కుటుంబాన్ని అభినం దించారు. భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర - గండేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపిడిఓ కర్రి హరికృష్ణ సత్యరెడ్డి తెలిపారు. బుధవారం మల్లేపల్లిలో పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలలో పింఛన్లు పంపిణీ పనితీరు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మల్లేపల్లి సర్పంచ్ దొమ్మా శ్రీను, డిప్యూటీ ఎంపిడిఓ ఐఎన్ శ్రీనివాస్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళపై కత్తితో దాడి

విశాలాంధ్ర - సామర్లకోట : సత్యనారాయణ పురంలో నివాసముంటున్న మహిళపై బుధవారం వ్యక్తి కత్తితో దాడి చేసి పరారయ్యాడు. రావు లక్ష్మి అనే మహిళ ట్రైన్‌లో కూరగాయలు, పువ్వులు అమ్ముకుంటూ సామర్ల కోట సత్యనారాయణపురంలో ఒంటరిగా నివసిస్తుంది. రైల్వే స్టేషన్లో టీ అమ్ముకునే కాయ రాజా అనే వ్యక్తి కొడవలితో లక్ష్మి కాళ్లు, చేతులపై కొయ్యడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీనికి వివాహేతర సంబంధమే కార ణమై ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. స్థానికులు పోలీ సులకు సమాచారం అందించడంతో పోలీసులు చేరుకునే ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించి స్థానికులు, కౌన్సిలర్ సెపేనీ సురేష్ సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

దేవస్థానం పాలక మండలి చైర్మన్‌గా శివకుమార్

విశాలాంధ్ర - ముమ్మిడివరం : నగర పంచాయతీ పరిధిలోని ఉమా సురేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి చైర్మన్‌గా జంధ్యాలా సాంబ శివకుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ ప్రాంగణంలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) సమక్షంలో పాలక మండలి ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది. చైర్మన్‌గా శివ కుమార్, ధర్మకర్తలుగా మట్ట పర్తి రజినికుమారి, దువ్వూరి లక్ష్మి,జనిపల్లి సత్యనారాయణ, ర్యాలీ నాగేంద్ర బాబు, వేములవలస అప్పారావు, అన్నా బత్తుల భాను, విధులూరి ఉదయకృప, శీలం శ్రీనివాసరావు, ఎక్స్ ఆఫిషియో సభ్యునిగా కొత్త లంక సూర్య వీరభద్ర రాజుతో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ హరీష్ ఎమ్మెల్యే సుబ్బరాజు మాట్లాడుతూ ఆలయ సంప్రదాయాలను కాపాడుతూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా పాలకమండలి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

విశాలాంధ్ర - మామిడికుదురు : కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తప్పనిసరిగా అమలు చేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రతినెలా పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటున్నామని పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. బుధవారం పి గన్నవరం మండలంలోని భవాని కాలనీలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిడ్డి మాట్లాడుతూ పి గన్నవరం నియోజవర్గంలో మొత్తం 37,950 మంది లబ్దిదారులకు రూ.16.19 కోట్ల రూపాయల మేర ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను పంపిణీ చేసినట్టు తెలిపారు. అలాగే లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఈ నెల పెన్షన్‌ను ఒక్కరోజు ముందుగానే పంపిణీ చేశామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జీపీ జ్యూయలర్స్ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : బంగారం వ్యాపారం ద్వారా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మంగళవారం కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెళ్లే మార్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన కెవిఆర్ ఆర్ట్ విల్లా, జిపి జ్యూయలర్స్‌ను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. అలాగే జిపి జ్యూయలర్స్ వ్యాపారాభివృద్ధి మరింతగా జరగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జ్యూయలర్స్ అధినేత కె గీతా ప్రవల్లిక, జి ప్రత్యూష, ముక్కవల్లి శ్రీరామచంద్రమూర్తి, మిద్దె ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సాంప్రదాయ పూజలతో పాటు అతిథుల సందేశాలతో ఉత్సాహంగా జరిగింది.

శివలింగం ధ్వంసం కేసులో నిందితుడి అరెస్టుపై హర్షం

పోలీసు అధికారులను సన్మానించిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, పోలిశెట్టి

విశాలాంధ్ర - రామచంద్రపురం : దక్షిణ కాశీగా పేరుగాంచిన ద్రాక్షారామ మాణిక్యాంబ సమేత శ్రీభీమేశ్వ రస్వామి ఆలయ వెనుక ప్రాంగణంలోని శివలింగాన్ని ధ్వంసం చేసిన కేసులో గంటల వ్యవధిలోనే నింధితు దుని అరెస్టు చేసి, భక్తుల మనోభావాలు కాపాడారని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం హర్షం వ్యక్తం చేశారు. బుధవారం సాయంత్రం ఆయన కూటమి పార్టీ నాయకులు జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఇతర నాయకులతో డీఎస్పీ కార్యాలయానికి వెళ్లి పోలీసు యంత్రాంగం పనితీరును, చిత్తశుద్ధిని అభినందిస్తూ రామచంద్రపురం డిఎస్పీ రఘువీర్, సీఐ ఎం వెంకటనారాయణ, ఎస్ఐ నాగేశ్వరరావు, ద్రాక్షారామం ఎస్ఐ ఎం లక్ష్మణ్ ఇతర పోలీసులను కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో దుస్సాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ దురదృష్టకరమైన ఈ సంఘటన, సున్నితమైన అంశాన్ని పోలీసులు సీరియస్‌గా తీసుకుని గంటల వ్యవధిలోనే నిందితుడిని అరెస్ట్ చేయడం అభినందనీయమని ప్రశంసించారు. ఇలాంటి సంఘ టనలు పునరావృత్తం కాకుండా చూడటంతోపాటు నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఉండపల్లి శివ, సాంబశివరావు, కవల నానాజీ, అంకం శ్రీనివాస్, కంచు మర్తి బాబురావు, గొల్లపల్లి కృష్ణ, సలాది నాయుడు నాగేశ్వరరావు, ఉడుముడి బుజ్జి, వినోద్, పలువురు పురోహితులు పాల్గొన్నారు.

మోడరన్ డిగ్రీ కాలేజీలో క్యాన్సర్ అవగాహన సదస్సు

విశాలాంధ్ర - రామచంద్రపురం : రామచంద్రపురం పట్టణం లయన్ జీవి రావు డిగ్రీ కాలేజీలో బుధవారం సర్వైవల్, బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణాలు, ప్రభావంపై శారదాకృష్ణ హాస్పిటల్ గైనకాలజిస్ట్, ఐవిఎఫ్ స్పెషలిస్ట్ డాక్టర్ ప్రీతి ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర ప్రీతి మాట్లాడుతూ క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తించడం ద్వారా తేలికగా నయం చేయవచ్చునని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ విధిగా క్యాన్సర్ నిర్ధారిత పరీక్షలు చేయించుకోవాలని, సరైన సమయంలో వ్యాధిని గుర్తిస్తే క్యాన్సర్ మహమ్మారి భారి నుండి బయటపడవచ్చన్నారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఒత్తిడి లేని జీవనవిధానం, యోగా వంటి ప్రక్రియలు జీవితంలో తప్పనిసరిగా భాగం కావాలని ఆమె సూచించారు. అనంతరం మోడరన్ విద్యా సంస్థల అధినేత వి రావు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య భద్రత చర్యల్లో భాగంగా ఈ అవగాహన సదస్సు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో వైద్యుల పాత్ర చాలా క్రియాశీలకమైనదని రావు కొనియాడారు. అనంతరం డాక్టర్ ప్రీతిని, జీవి రావు ఆధ్వర్యంలో ఆత్మీయంగా సత్కరించారు. కార్యక్రమంలో డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ జి మాణిక్యం, పట్టణ ప్రముఖుడు గొల్లపల్లి కృష్ణ, మోడరన్ డిగ్రీ కాలేజీ స్టాఫ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వివేకానందలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - రాజోలు : మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురంలోని వివేకానంద ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో క్రిస్మస్ , నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులు శాంతాక్లాజ్ వస్త్ర ధారణలో సందడి చేశారు. అమెరికాలో ఉంటున్న రామరాజు లంక గ్రామానికి చెందిన చొప్పల రాజశేఖర్ పంపిన చలి దుప్పట్లను విద్యార్థుల చేతుల మీదుగా పలువురు పేదలకు పంపిణీ చేసి మానవత్వం చాటారు. ట్రీచర్ సుధాకర్ విద్యార్థులకు మంచి వక్తిత్వం అనే అంశంపై మాట్లాడి క్రిస్మస్ నూతన సంవత్సర కేకును ప్రిన్సిపాల్ ప్రసాద్, రమేష్ బాబు కలసి కట్ చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

డా॥ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

మద్యం వేళల పెంపుపై ప్రజాసంఘాల ఆగ్రహం

విశాలాంధ్ర - అమలాపురం : నూతన సంవత్సర వేడుకల ముసుగులో రాష్ట్ర ప్రభుత్వం మద్యం షాపుల వేళ లను పెంచడంపై ప్రజాసంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు జి దైవకృప, కార్యదర్శి డి ఆదిలక్ష్మి, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టి బత్తుల తులసీరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంక టేశ్వరరావు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జి దుర్గాప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ శంకర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభు త్వం ఒక 'మద్యం వ్యాపారి'లా మారిందని, ప్రజల సంక్షే మాన్ని చూడాల్సిన ప్రభుత్వమే ఒక మద్యం వ్యాపారిలా ఆలో చించడం సిగ్గుచేటు. మూడు రోజుల పాటు మద్యం షాపులు మూసివేయాలని మేము వినతి పత్రాలు ఇస్తే, దానికి విరు ద్ధంగా అర్ధరాత్రి 1గంట వరకు షాపులు తెరిచి ఉంచాలని జీవోలు ఇవ్వడం ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందని మండిపడ్డారు. ఐద్వా నేతలు దైవకృప, ఆదిలక్ష్మి ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కె శంకర్ మాట్లా డుతూ.."అర్ధరాత్రి వరకు మద్యం ఏరులై పారు తుంటే మహిళలకు రక్షణ ఎక్కడ ఉంటుంది? తాగుబోతులు రోడ్లపై వీరంగాలు వేస్తుంటే సామాన్యులు బయటకు వచ్చే పరిస్థితి ఉందా? ఆదాయం కోసం సామాన్యుల తాళిబొట్లు తెంచేలా ప్రభుత్వం వ్యవహరిస్తోంది" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుకారెం వెంకటే శ్వరరావు, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ స్ తులసీరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కాయకష్టం చేసుకునే కూలీలు, పేదలు, కార్మికులు తమ సంపాదనంతా మద్యానికి తగలేసి కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారు. రోడ్డు ప్రమా దాల్లో యువత ప్రాణాలు కోల్పోతుంటే ప్రభుత్వం కేవలం ఖజానా నింపుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. వేడుకల పేరుతో విషాన్ని అమ్మడం తక్షణమే ఆపాలి" అని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరించి పెంచిన వేళలను వెనక్కి తీసుకోకపోతే, ప్రజలను చైతన్యపరిచి రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని నాయకులు హెచ్చరించారు.

ద్రాక్షరామ గుడిలో శివ లింగాన్ని ధ్వంసం చేసిన వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర - అమలాపురం : సమాజంలో వ్యక్తులు తనకు చేసే అన్యాయాలు పై పరోక్ష పద్ధతిలో తిరుగుబాటే అతని నైజం. వివరాలు వెల్లడించిన ఎస్పీ రాహుల్ మీనా. సంఘటన జరిగిన గంటలు వ్యవధిలో నిందితుడ్ని పట్టున్నామని చెప్పారు. అతని మానసిక స్థితిని విశ్లేషించామనీ కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్పీ తెలిపారు. శెట్టిబలిజ, కులానికి చెందిన శీలం శ్రీనివాస్ తోట పేట గ్రామం, రామచంద్రపురం మండలానికి చెందినవాడు. ఆ గ్రామ సుయ్యి వల్ల తనకు ఇబ్బందిగా మారిందని భావించి దానిని కప్పి పెట్టి, దాని స్థానంలో బోరు కొట్టించాడు. అలాగే గతంలో తన ఇంటిపొలానికి సంబందించిన కేసు విషయమై6 రామచంద్రపురంలో ఒక లాయర్‌ని కలిసి సమస్య చెప్పి, అతనికి మూడు వేల రూపాయలు డబ్బులు ఇవ్వగా, ఆ లాయర్ డబ్బులు తీసుకొని కేసు పరిష్కారం చేయకపోవటం వలన సదరు లాయరు పై కోపంతో అతని ఇంటి మెట్లను, గోడను సుత్తితో కొట్టి పాడుచేసాడు. కలగండ సూరిబాబు అనే బ్రాహ్మనుడు హెూమం జరిపించి రోడ్డు త్రవ్వి, పైపులు పెట్టి కాలువ వేయగా, అటు వైపు గల డ్రైనేజ్ వేస్ట్ వాటర్ అంతా తన ఇంటి ముందర నుండి వెళ్ళడంతో సదరు కాలువను పాడుచేసినాడని గొడవ పడ్డాడు. కలగండ సూరిబాబుకి, శ్రీనివాస్‌కి మధ్య గొడవలు జరుగగా, ఆ తరువాత పనిలో భాగంగా ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి వారి గుడి ఆవరణలో గల కోనేరు వద్ద గల ఒక శివలింగానికి కలగండ సూరిబాబు పంతులు పూజ చేయడం చూశాడు. కలగండ సూరిబాబు పంతులుని ఎవ్వరు పూజలకు పిలవకూడదని, అతనికి ఎలాగైనా నష్టం కలిగించాలనే దురుద్దేశ్యంతో శీలం శ్రీనివాస్ 30వ తేదిన అర్ధ రాత్రి దాటిన తరువాత ఒక్కడే తన తెల్లటి హెూండా యాక్టివా మోటార్ సైకిల్ పై సుత్తి తీసుకొని వెళ్లాడు. ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి వారి గుడి ఆవరణలో గల కోనేరు మెట్ల వద్ద ఉన్న శివ లింగంను సుత్తితో కొట్టి ధ్వంసం చేసి వెంటనే అక్కడ నుండి తన మోటార్ సైకిల్ పై పారిపోయాడు. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాహుల్ మీనా, ఆదేశాల మేరకు రామచంద్రపురం సబ్-డివిజనల్ పోలీస్ ఆఫీసర్ బి రఘువీర్ ఆధ్వర్యంలో 5 టీమ్‌లతో 50 సిసి కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించి ముద్దాయిని పట్టుకున్నారు. సిఐ వెంకట నారాయణ, ద్రాక్షారామ ఎస్సై లక్ష్మణ్, రామచంద్రపురం ఎస్సై నాగేశ్వరరావు, పామర్రు ఎస్సై సోమేంద్ర రామచంద్ర పురం సర్కిల్ క్రైమ్ సిబ్బందిని ఏస్పీ అభినందించారు.

ఎంపీడీవో వెంకటాచలం సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి

విశాలాంధ్ర - కాట్రేనికోన : విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన కాట్రేనికోన మండల అభివృద్ధి అధికారి ఎస్ వెంకటాచలం సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తాయని పలువురు వక్తలు కొనియాడారు. బుధవారం కాట్రేనికోన కళ్యాణ మండపంలో ఎంపీడీవోగా స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన వెంకటాచలంను మండల నాయకులు, ఉద్యోగులు ఘనంగా ఎంపీడీవో దంపతులకు దుస్సాలువలు కప్పి పూలమాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. సన్మాన సభలో రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగులు కాట్రేనికోన మండలానికి వచ్చేటప్పుడు బాధగా వస్తారని, వెళ్లేటప్పుడూ బాధగానే వెళ్తారని ఇది మండల ప్రజల మంచితనానికి నిదర్శనం అన్నారు. పార్టీలకు అన్ని వర్గాల వారికి వెంకటాచలం విశేష సేవలు అందించి అందరి మన్ననలను అందుకు న్నారని ఆయన కొనియాడారు. రెండు ప్రభుత్వాల పాలన లోనూ ఇక్కడ పనిచేసి చిరునవ్వుతో ప్రజల సమస్యలు పరిష్క రించి వివాద రహితుడుగా, మంచి ప్రజాఅధికారిగా చలం పేరు తెచ్చుకున్నారని , సహజంగా ఉద్యోగులు ఉద్యోగ పదవీకాలం పెరగాలని కోరుకునే ఈ రోజుల్లో స్వచ్ఛంద పదవి విరమణ చేయడం ఎంపీడీవో చలం గొప్పతనానికి నిదర్శనం అని మండల వైసీపీ కన్వీనర్ నల్లా నరసింహమూర్తి అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో తహసిల్దార్ రవికిరణ్, మండల పరిషత్ అధ్యక్షురాలు కోలాటి సత్యవతి సత్యం, ఉపాధ్యక్షులు సాన బోయిన నాగేశ్వ రరావు, జడ్పీటీసీ నేల కిషోర్, ముమ్మిడివరం ఎంపీడీవో దీక్షి తులు, నాయకులు నడింపల్లి సుబ్బరాజు, ఆకాశం శ్రీను, చొల్లంగి వెంకటేశ్వరరావు, గుత్తుల సత్యనారాయణ, ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ సుబ్రహ్మణ్యం, ఎంఈఓ వెంకటర మణ, అంబాజీపేట ఎంపీడీవో మమత, పంచాయతీ కార్యదర్శులు జెవివి సత్య నారాయణ, పివీ రామారావు, ఇతర మండలాల అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఒక రోజు ముందే పింఛన్లు పంపిణీ చేసిన కూటమి నాయకులు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఖాదీ విలేజ్ ఇండస్ట్రీ రాష్ట్ర వైస్ ఛైర్మన్ కొమ్ముల కన్నబాబు నియోజకవర్గ కేంద్ర మైన ప్రత్తిపాడులో పలువురు వృద్ధులకు, దివ్యాంగులకు అందజేశారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లా డుతూ ప్రజా సంక్షే మం, అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌సి అభివృద్ధి కమిటీ వర్కింగ్ ఛైర్మన్ వెలుగుల నాని, సొసైటీ డైరెక్టర్ వెంకన్న దొర, పోలిశెట్టి శ్రీను, రావూరి తాతాజీ, మదిన స్వామి తదితరులున్నారు. ఒకటో తేదీ ఆంగ్ల సంవత్సరం రావడంతో ఒకరోజు ముందే పింఛను పంపిణీ చేశారు.

ఏఐ రెడీనెస్ లెర్నింగ్ మాడ్యూల్స్ ప్రామాణిక పత్రాన్ని అందుకోనున్న ఎంపీ హరీష్

విశాలాంధ్ర - అమలాపురం : నేడు ఢిల్లీలో జరిగే నైపుణ్యాభివృది, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ నిర్వహించే ప్రత్యేక కార్యక్రమానికి రాష్ట్రపతి భవన్‌కు ఆహ్వానం అందిన కొద్దిమంది ఎంపీలలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగికి ఆహ్వానం అందింది. తనకు ఆహ్వానం రావడం గర్వంగా ఉందని ఎంపీ హరీష్ బాలయోగి సంతోషాన్ని తెలిపారు. స్కిల్లింగ్ ఫర్ ఏఐ రెడీనెస్ లెర్నింగ్ మాడ్యూల్స్‌ను విజయ వంతంగా పూర్తి చేసిన ఎంపీలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకోనున్నట్లు ఎంపీ హరీష్ బాలయోగి ప్రకటించారు.

ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకుల

రౌడీషీట్ కేసులు వెనక్కి తీసుకోవాలి

విశాలాంధ్ర - అమలాపురం, ఆలమూరు : విద్యార్థి నాయకులపై రౌడీషీట్‌ల? ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడతారా? విశాఖపట్నం ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులపై పెట్టిన రౌడీషీట్‌ను వెనక్కి తీసుకోవాలని ఆలమూరు సమత కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ విద్యా రంగ సమస్యలపై అఖిల భారత విద్యార్థి సమాఖ్య నిరంతరం పోరాటం చేస్తుందని అరెస్టులు, కేసులు ఉద్యమాలను ఆపలేవు అన్నారు, విద్యార్థి నాయకులు పై రౌడీషీట్‌లు పెట్టడానికి హత్యలు చేశారా, రేప్‌లు చేశారా అని అడుగుతున్నాం మీరు ఎన్ని కేసులు అయిన పెట్టండి మీకు తగిన బుద్ధి చెప్పడానికి మేము వెనకాడము. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు కావస్తున్న ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయింది. కానీ ఫీజు రీయింబర్స్మెంట్‌లు విడుదల చేయాలి, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలి, యూనివర్సిటీలకు నిధులు ఇవ్వాలి, సంక్షేమ హాస్టల్‌లో మౌలిక వసతులు పెంచాలి, మెస్ చార్జీలు పెంచాలి అని పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం పోరాటం చేస్తున్న ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులపై అక్రమ కేసులు పెట్టడం మాత్రం చేస్తున్నారని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు, ఇదేనా మీ రెడ్ బుక్ రాజ్యాంగం అక్రమంగా పెట్టిన కేసులు వెనక్కి తీసుకోకపోతే అన్ని ప్రజాసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం, ఈ ప్రభుత్వ అక్రమాలను నిలదీస్తాం అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు కుమార్, నూకన్న ప్రసాద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు పెదపట్నం లంక ప్రధాన రహదారికి మోక్షం

విశాలాంధ్ర - మామిడికుదురు : రెండు దశాబ్దాలుగా నరకయాతన అనుభవిస్తున్న లంక గ్రామాల ప్రజల కష్టాలు కొత్త ఏడాదికి తీరనున్నాయి. పి గన్నవరం శాసన సభ్యులు గిడ్డి సత్యనారాయణ చొరవతో పెద పట్నం లంక ప్రధాన రహదారికి ఎట్టకేలకు మోక్షం లభించింది. ప్రభుత్వాలు మారుతున్నా లంక వాసుల కష్టాలు తీరకపోవడంతో స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ప్రత్యేక శ్రద్ధ చూపారు. వీరి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరుకై పట్టు వదలని విక్రమార్కునిలా కృషి చేశారని ఎన్డీయే కూటమి నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సుమారు రూ.1.10 కోట్ల రూపాయలు వ్యయంతో ఈ రహదారి అభివృద్ధి పనులకి బుధవారం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సన్మానించారు. రెండు దశాబ్దాల కోరిక కొత్త ఏడాదిలో తీరనుందని ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, ఎన్డీయే కూటమి నాయకులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర - అమలాపురం రూరల్ : దేశాభివృద్ధిలో అహెూరాత్రులు శ్రమిస్తున్న వివిధ వర్గాల శ్రమజీవులకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) డా బిఆర్ అంబేద్కర్ కోన సీమ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసి దుర్గారావు నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరిహద్దుల్లో కాపలా కాసే జవాన్లు, దేశానికి అన్నం పెట్టే రైతులు, రాజ్యాంగ విలువలను కాపాడే న్యాయ మూర్తులు, శాంతిభద్రతల రక్షకులైన పోలీసులు, సమాజ నిర్మా ణంలో భాగ స్వాములైన ఉపాధ్యాయులు, వైద్యులు, శాస్త్రవేత్తలు, పారిశుధ్య కార్మి కులు, పారిశ్రామిక శ్రామికుల సేవలను. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్. మీడియా మిత్రుల సేవలను కొనియాడారు. వీరి కృషి వల్లే దేశం పురోగతి బాటలో పయ నిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ 2026 నూతన సంవత్సరం అందరి జీవితాల్లో సుఖ శాంతులు నింపాలని ముఖ్యంగా యువతరం వివిధ రంగాల్లో రాణించి దేశ ఖ్యాతిని చటాలని ఆయన ఆకాంక్షించారు.

మెర్లపాలెంలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండలంలోని మెర్లపాలెం గ్రామంలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి ఏఓ జెవి పట్టాభి రామయ్య రైతులకు ఎరువుల యాజ మాన్యంపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, రైతులు పంటల అవసరాలకు అనుగుణంగా సమతుల్య ఎరువుల విని యోగం చేయాలని సూచించారు. రైతులకు అవసరమైన మేరకు యూరియా అందుబాటులో ఉందని, ఎరువుల కొరతపై రైతులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విఏఏ శశి ప్రియ, శిరీష తదితరులు పాల్గొని రైతులకు సాంకేతిక అంశాలపై సూచనలు అందించారు. రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సూచిం చిన విధంగా ఎరువుల వినియోగిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని అధికారులు తెలిపారు.

అంబేద్కర్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - కరప : కాకినాడ లైఫ్ ఆసుపత్రిలో అంబేద్కర్ క్యాలెండర్ ఆవిష్కరణ డాక్టర్ భానుమతి ఆధ్వర్యంలో ఘనంగా జరిగిందని రచయిత సవిలే రాజేష్ పేర్కొన్నారు. ఉపాసికి డా భానుమతి మాట్లాడుతూ పది హేనేళ్ళుగా అంబేద్కర్ భావజాలాన్ని, క్యాలెండర్, పుస్తకాలు రూపంలో తీసుకువెళుతున్న రాజేష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాబ్జీ, అడ్వకేట్ పృధ్విరాజ్, వెంకట్రావు, రాఘవులు, చంద్రరావు, రామారావు, అప్పారావు పాల్గొన్నారు.

బాలల పరిరక్షణలో 2025లో గణనీయమైన పురోగతి

విశాలాంధ్ర - ముమ్మిడివరం : బాలల పరిరక్షణ విషయంలో 2025 సంవత్సరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు ఒక కీలకమైన సంవత్సరం. జిల్లా పరిపాలన, చట్ట అమలు సంస్థలు, కమ్యూనిటీ నాయకులతో సమన్వయంతో పనిచేస్తున్న 'అలర్ట్' అనే స్వఛరేద సంస్థ ఈ సంవత్సరంలో మొత్తం 13 మంది పిల్లలను రక్షించింది. వీరిలో 173 మంది పిల్లలను బాల్య వివాహాల నుండి కాపాడగా, 13 మందిని అక్రమ రవాణా నుండి రక్షించారు. స్వఛరేద సంస్థ రక్షించిన మొత్తం అక్రమ రవాణాకు గురైన పిల్లలలో 3 మంది బాలికలు మరియు 10 మంది బాలురు ఉన్నారు.'అలర్ట్' అనేది దేశంలోని అతిపెద్ద బాలల పరిరక్షణ నెట్‌వర్క్‌లలో ఒకటైన 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ జెఆర్‌సిలో భాగస్వామి. ఈ నెట్‌వర్క్‌లో 451 జిల్లాల్లో పనిచేస్తున్న 250కి పైగా స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములుగా ఉన్నాయి, ఇవి పిల్లల హక్కులను పరిరక్షించడానికి, వారిపై జరిగే నేరాలను నిరోధించడానికి కృషి చేస్తున్నాయని. సమన్వయ చర్యల ప్రభావం గురించి 'అలర్ట్' సంస్థ కార్యనిర్వాహక కార్యదర్శి వైఎల్ జయరాజ్ మాట్లాడుతూ "బాలల పరిరక్షణ విషయంలో 2025 మాకు ఒక మైలురాయి సంవత్సరం. జిల్లా పరిపాలన, పోలీసు అధికారులు, గ్రామ పంచాయతీలు మరియు ఉపాధ్యాయులతో కలిసి పనిచేయడం క్షేత్ర స్థాయిలో స్పష్టమైన మార్పును తీసుకువచ్చిందని. మన సమాజంలో అత్యంత బలహీన వర్గాలలో పిల్లలు ఉన్నారు, మరియు వారిని రక్షించడం చాలా ముఖ్యం అయినప్పటికీ, అది కేవలం మొదటి అడుగు మాత్రమే. పేదరికం, బాల కార్మిక వ్యవస్థ మరియు బాల్య వివాహాల చక్రాన్ని మనం విఛిన్నం చేయాలనుకుంటే, వారి పునరావాసం, వారు తిరిగి పాఠశాలకు వెళ్లేలా చూడటం మరియు సంక్షేమ పథకాల ద్వారా బలహీన కుటుంబాలకు మద్దతు ఇవ్వడం చాలా అవసరం.అని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా జెఆర్‌సి భాగస్వాములతో అలర్ట్ స్వచ్ఛంద సంస్థ ఈ జిల్లాలోని 2030 నాటికి బాల్య వివాహాలను అంతం చేయడానికి, బాల కార్మిక వ్యవస్థ నుండి పిల్లలను రక్షించడాని మరియు బాలల అక్రమ రవాణాను అరికట్టడానికి వివిధ ప్రభుత్వ శాఖలతో తీవ్రంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ప్రతి మతంలోనూ మత పెద్దలే వివాహాలను జరిపిస్తారనే వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని, బాల్య వివాహం శిక్షార్హమైన నేరం అని, ఏ మతమూ ఈ నేరాన్ని ఆమోదించదని తెలియజేయడానికి ఈ నెట్‌వర్క్ దేశవ్యాప్తంగా వివిధ మతాలకు చెందిన మూడు లక్షలకు పైగా మత పెద్దలను భాగస్వాములను చేసింది. జిల్లాలోని పెద్ద సంఖ్యలో ఉన్న మతపరమైన ప్రదేశాలు తమ ప్రాంగణంలో బాల్య వివాహాలు అనుమతించబడవని ప్రకటించే పోస్టర్లను ఏర్పాటు చేస్తామన్నారు. 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' కింద ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల విస్తృత ప్రచారంలో జిల్లా యంత్రాంగంతో సన్నిహిత సమన్వయంతో పనిచేస్తూ, ఈ ఎన్జీఓ వివాహాల సమయంలో సేవలు అందించే క్యాటరర్లు, టెంట్ సరఫరాదారులు, టైలర్లు మొదలైన వారిని సంప్రదిస్తోంది, వీరు బాల్య వివాహాల నివారణలో కీలకమైన వారధిగా ఉన్నారని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.